RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

## ఛత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ వాసి

తెలంగాణ కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు మృతి



2లో



2లో

భగవత్ వ్యాఖ్యలు ముమ్మాటికీ

## రాజ్యాంగ విరుద్ధమే

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 3. సంచిక :120 జనవరి 19 ఆదివారం 2025 పేజీలు 8 వెల: రూ. 1.00 epaper.manasakshi.in

## రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ



2లో

కార్డులు రానివారు గ్రామసభల్లో దరఖాస్తు

మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి

# ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో అవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సినిమా నిర్మాణంలో ప్రపంచ గమ్యస్థానంగా హైదరాబాద్

అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





2లో



# 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంపిణీ

ఆస్తి హక్కులతో భరోసా వస్తుందన్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ:,మనసాక్షి:** ప్రధాని నరేంద్ర మోడీ శనివారం సుమారు 65 లక్షల ఆస్తి హక్కు కార్డులు పంపిణీ చేశారు. అవి ఆర్థిక కార్యకలాపాలను పెంపొందిస్తాయని, దారిద్య నిర్మూలనకు దోహదం చేస్తాయని ప్రధాని మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా లబ్దిదారులు కొంత మందితో మాట్లాడారు. ఈ పథకం రుణాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి తోడ్పడుతుందని ఆయన చెప్పారు. పది రాష్ట్రాలు ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, మిజోరామ్, ఒడిశా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలోని 50 వేల పైచిలుకు గ్రామాల్లో లబ్దిదారులకు ఈ ఆస్తి కార్డులు పంపిణీ చేశారు.'శనివారం 65 లక్షల కార్డుల పంపిణీ దృష్ట్యా గ్రామాల్లోని సుమారు 2.24 కోట్ల మంది లబ్దిదారుల వద్ద ఇప్పుడు స్వమిత్వ ఆస్తి కార్డులు ఉంటాయి' అని ప్రధాని తెలిపారు. 'ఆస్తి హక్కులు ప్రపంచ

మిగతా 2లో



# రూ.3,500 కోట్ల పెట్టుబడికి శ్రీధర్‌బాబు సమక్షంలో ఒప్పందం

## తెలంగాణలో ఎస్‌టీటీ డేటా సెంటర్ భారీ పెట్టుబడి

**హైదరాబాద్,మనసాక్షి:** తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ఎస్‌టీటీ డేటా సెంటర్ ముందుకొచ్చింది. ఈ సంస్థ రూ.3,500 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్‌లోని ఎస్‌టీటీ డేటా సెంటర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంవోయూపై ఎస్‌టీటీ సీఈవో బ్రూనో సంతకాలు చేశారు. ఇప్పటికే హైటెక్ సిటీలో ఓ డేటా సెంటర్ నిర్వహిస్తోన్న ఎస్‌టీటీ.. ముచ్చర్ల మీర్‌ఖాన్‌పేట్‌లో మరో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఎస్‌టీటీ డేటా సెంటర్ సంస్థ నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. డేటా సెంటర్ హబ్‌గా హైదరాబాద్ మారుతోందని హర్షం వ్యక్తం చేశారు.



2లో

## ఇంకా కొలిక్కిరాని మంచు కుటుంబం వివాదాలు

తాజాగా విష్ణును ఉద్దేశిస్తూ మనోజ్ ఆసక్తికర ట్వీట్

మంచు ఫ్యామిలీలోతగ్గని మంటలు

మంచు మనోజ్‌పై మోహన్‌బాబు ఫిర్యాదు

కలెక్టర్‌ను కలిసిన మనోజ్



2లో

## ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని దుస్థితి

వీధిలైట్ల నిర్వహణకు నిధుల కొరత

లోకల్ బాడీలో మాదే ఒంటరి పోరాటమే

బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి

# కూలీలెవరో గ్రామాల్లో నిర్ణయించాలి

హైదరాబాద్:,**మనసాక్షి:** వ్యవసాయ కూలీలకు భరోసా ఇచ్చే విషయంలో ప్రభుత్వం కోతలు విధించ డం దుర్మార్గమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. కోటి మంది వ్యవసాయం కూలీలు ఉంటే, ఆరు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తామంటున్నారని.. ఇదేం న్యాయమని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలను నిర్ణయించాల్సింది గ్రామాల్లో అని తెలిపారు. ఎవరు కూలీకి పోతున్నారో.. ఎవరు పోవట్లేదో గ్రామాల్లో అడగాలని.. అంతేగానీ కంప్యూటర్ డేటా ఆధారంగా కోతలు విధించడం దుర్మార్గమని మండిపడ్డారు. ఎన్నికల మేనిఫెస్టోలో వ్యవసాయ కూలీలు అందరికీ ఏడాదికి 12వేలు ఇస్తాం అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడేమో అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. కూలీలు గ్రామాల్లో ఉంటే.. గ్రామాల్లో దరఖాస్తులే తీసుకోలేదని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. ఉపాధి హామీలో 52లక్షల మంది కార్డులు, 1.4కోట్ల మంది కూలీలు



డేటా పేరుతో కోతలు విధించడం సరికాదు

కోటిమంది వ్యవసాయ కూలీలకు న్యాయం చేయాలి

ఉన్నారని తెలిపారు. 20 రోజులు పని చేసే వారికే అని నిబంధనలు పెట్టి, అర్హులను 25 లక్షలకు కుదించారని ఆరోపించారు. ధరణిలో పెట్టి ఆ 25లక్షల్లో గుంట భూమి ఉన్నా ఇచ్చేది లేదని అర్హుల సంఖ్యను ఆరు లక్షలకు కుదించారని తెలిపారు. 94 శాతం మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎగ్గొట్టి, ఆరు శాతం మందికి ఇస్తామంటే.. అది ఎగ్గొట్టడమే కదా అని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలకు భరోసా ఇవ్వడానికి ఈజీఎస్ నిబంధన ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల్లోనే ఎక్కువ మంది కూలీలు ఉంటారని తెలిపారు. దళిత, గిరిజన, బీసీల నోళ్లు కొట్టడానికి చేతులు ఎట్లా వచ్చాయని మండిపడ్డారు.అప్పు కట్టాలని వేధిస్తే ఆదిలాబాద్ జిల్లా బేల మండలం సైదాపూర్ గ్రామానికి చెందిన రైతు బ్యాంకులోనే పురుగుల మందు తాగి చనిపోయిండని హరీశ్‌రావు తెలిపారు. రుణమాఫీ అయిపోతే ఈ రైతు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడని ప్రశ్నించారు. ఈ రైతును చంపింది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీనే అని ఆరోపించారు. రుణమాఫీ అయిపోయిందని రేవంత్ రెడ్డి అంటున్నాడని తెలిపారు. రుణమాఫీ విషయంలో రేవంత్ మోసం వల్లే రైతు చనిపోయాడని అన్నారు.





# భగవత్ వ్యాఖ్యలు ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధమే

**పాట్నా:** దేశ స్వాతంత్ర్యం విషయంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ విరుచుకుపడ్డారు. ఆయన రాజ్యాంగ విరుద్ధంగా వ్యాఖ్యానించారని మండిపడ్డారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన' సంవిధాన్ సురక్ష సమ్మేళన్ ' కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ' బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అణగారిన వర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నాయి. మైనారిటీ, దళితులు, రాజకీయాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ వారికి ఎలాంటి అధికారాలు ఉండడం లేదు. ఆర్ఎస్ఎస్ సహా మరికొన్ని సంస్థలే దేశాన్ని నడుపుతున్నాయి. దేశ సంపద కొందరు పారిశ్రామిక వేత్తల చేతుల్లోనే ఉంది. భారత రాజ్యాంగం ఒక పుస్తకం మాత్రమే కాదని, దళితులు ఎదుర్కొన్న అన్యాయాల గురించి అది మాట్లాడుతుంది. ' అని రాహుల్ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన కచ్చితంగా అవసరమని, ఇది అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తుందని, రాహుల్ అన్నారు. కాగా, ఇటీవల ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ స్వాతంత్యం÷-ర విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందన్నారు. శత్రువులతో భారత్ ఎన్నో శతాబ్దాల పాటు పోరాడిందని, అయితే రామమందిర ఉద్యమం ఎవరినీ వ్యతిరేకించడానికి ప్రారంభించింది కాదన్నారు. దేశం తనను తాను మేలుకొల్పుకోవడానికి చేసింది మాత్రమేనని అన్నారు. భారత్ తన కాళ్లపై నిలిచి ప్రపంచానికి మార్గం చూపుతుందని, రామమందిర ప్రతిష్ఠాపన సందర్భంగా దేశంలో ఎలాంటి అసమ్మతి చోటుచేసుకోలేదన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ తీవ్రంగా స్పందించారు. మోహన్‌భగవత్ రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడారని విమర్శించారు.

## ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

**హైదరాబాద్:** ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

÷లుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్టు తెలిపారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఆవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అవార్డుల కోసం లోగోతో సహా విధి విధానాలు, నియమ, నిబంధనల పై కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతిదీ పెంచేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలపాటు రాష్టాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవన్నట్టు తెలిపారు. ఫీచర్ ఫిల్మ్ లు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు వంటి వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డులలో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందచేస్తారు. గద్దర్ అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్ హరీశ్, ఈడీ కిషోర్‌బాబు, కమిటీ చైర్మన్ బీ నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు జయసుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ వాసి

**హైదరాబాద్:** రెండ్రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా పూజారి కాంకేర్–మారేడుబాక అడవుల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో మరణించిన వారిలో తెలంగాణకు చెందిన మావోయిస్టు కీలక నేత మృతిచెందారు. మావోయిస్టు తెలంగాణ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న బడే చొక్కారావు అలియాస్ దామోదర్ పోలీసు కాల్పుల్లో మృతి చెందినట్టు మావోయిస్టు పార్టీ ప్రకటించింది. దామోదర్‌పై గతంలో రూ.50లక్షల రివార్డు ఉంది. బడే చొక్కారావు (దామోదర్) స్వస్థలం ములుగు జిల్లా కాల్వపల్లి.

బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 18 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు మావోయిస్టు పార్టీ ప్రకటించింది. గురువారం జరిగిన ఎన్‌కౌంటర్ అనంతరం భద్రతా బలగాలు మావోయిస్టుల ఆయుధాలు స్వాధీనం చేసుకోవడంతోపాటు భారీ బంకర్‌ను గుర్తించాయి. ఇందులో సొరంగల్ దేశవాళీ రాకెట్ లాంచర్లు, పెద్దఎత్తున యంత్రాలు, మందుగుండు సామగ్రి, విద్యుత్తు లైన్ నిర్మించే సిల్వర్ వైర్లు లభించాయి.

## రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ



హైదరాబాద్: రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డులు అందేవరకు ఈ పక్రియ కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కులగణన, సామాజిక, ఆర్థిక సర్వే వివరాల ఆధారంగా, పాత రేషన్ కార్డుల సమాచారం ప్రకారం అర్హుల పేర్లు నమోదు చేసినట్లు చెప్పారు. అర్హులని భావించినవారు.. ఎవరికైనా కార్డులు రాకపోతే గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు.

## అమలు కానీ హామీలపై ఢిల్లీలో పచ్చి అబద్ధాలు

**హైదరాబాద్:** ఇచ్చిన హామీలు అమలు చేశామని ఢిల్లీకి వెళ్లి అబద్ధాలు ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఎన్నికల సమయంలో తెలంగాణ ఎలాగైతే మోసం చేశారో అలాగే ఢిల్లీ ప్రజలను కూడా మోసం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తామని అధికారంలోకి వచ్చిన మీకు చిరు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం దురదృష్టకరమని అన్నారు. నాలుగు నెలలుగా పంచాయతీ కార్మికులు, మూడు నెలలుగా ఉద్యోగులు, నెల గడిచినా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు అందక వెతలు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓలు ఇలా వేల మంది చిరు ఉద్యోగులు జీతాలు ఇవ్వాలని ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకున్న దయనీయ పరిస్థితి నెలకొందని అన్నారు. దాదాపు అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. నెలలు గడిచినా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారమై, అప్పుల పాలవుతున్నారని తెలిపారు. కండ్లు కాయలు కేసులా జీతాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. కుర్చీ కాపాడుకోవడం కోసం ఢిల్లీకి చక్కర్లు కొట్టడం, విదేశాలకు వెళ్లి వేల కోట్ల పెట్టుబడులు తెస్తున్నామనే డబ్బా ప్రచారం చేసుకోవడం మానేసి పాలనపై దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికైనా చిరు ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చ



ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచుకోవాలని, దేశంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణలో సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టుల కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు.

హైదరాబాద్: సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, అనుకూల మైన విధానాలు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆకర్షించాయి. ఈ భాగస్వామ్యం తెలుగు రాష్ట్రానికి కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, ఆర్థికాభివృద్ధికి సహాయపడే అవకాశం ఉంది. ÷మీకండక్టర్ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడనున్నాయి. హైదరాబాద్ ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడంలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించనుంది. ÷ాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సింగపూర్‌లో సెమీకండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ (ఎస్–ఎస్ఐఏ)తో ప్రత్యేక రౌండ్ టేబుల్ చర్చ నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ సంస్థలు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఎస్ఐఏ ఛైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ ఛైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సి.ఎస్.చుహ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. చర్చల్లో రాష్ట్రంలో సెమీకండక్టర్ పరిశ్రమ స్థాపనకు అందుబాటులో ఉన్న అనుకూలమైన పరిస్థితులను మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వాతావరణం, ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందించే సహకారం ప్రోత్సాహకాలను వివరించారు. ÷-రపంచ వ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తెలంగాణ రాష్ట్రం కీలకమైన కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానానికి ఎస్ఐఏ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. ÷మీకండక్టర్ల పరిశ్రమల పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ ఏడాది చివర్లో సింగపూర్ నుంచి తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శించి, పరిశీలన జరుపుతారని తెలిపారు.


## ఇంకా కొలిక్కిరాని మంచు కుటుంబం వివాదాలు



**హైదరాబాద్,:** మంచు కుటుంబంలో వివాదాల ఎపిసోడ్ కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే కేసుల పరంపరం కొనసాగుతుండగా.. తాజాగా మనోజ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. వివాదానికి ఎండ్ కార్డ్ వేసేలా ఈ ట్వీట్ ఉంది. చర్చలకు అన్న విష్ణును ఆహ్వానిస్తూ మనోజ్ ట్వీట్ చేశాడు. 'రండి ఇద్దరు కలిసి కూర్చొని మాట్లాడుకుందాం. నేను ఒక్కడినే వస్తాను. ఏ ప్లేస్‌కైనా వస్తాను. ఎవరినో అడ్డం పెట్టుకుని మాట్లాడాల్సిన అవసరం నాకు లేదు. నాన్నని, మహిళ, సిబ్బందిని అడ్డం పెట్టుకుని మాట్లాడాల్సిన అవసరం లేదు. మన వద్ద ఉన్న సమస్యకు ఒక పరిష్కారం తీసుకొని వద్దాం. ఆరోగ్యకరమైన వాతావరణంలో చర్చలు జరుపుకుందాం.' అంటూ మనోజ్ ట్వీట్ చేశారు. ఇక శుక్రవారం నాడు ఒక ట్వీట్ చేసిన మనోజ్.. అందులో షాకింగ్ కామెంట్స్ చేశాడు. "కన్నప్పలో రెబల్ స్టార్ కృష్ణం రాజు మాదిరిగా సింహం అవ్వాలని ప్రతి ఫ్రాడ్ కుక్కకి ఉంటుంది. ఈ విషయం నువ్వు ఇదే జన్మలో తెలుసుకుంటావ్' అని పోస్ట్ చేసిన మనోజ్.. ఆ పోస్టుకు విష్ణును ట్యాగ్ చేశాడు.

## 22న వినీలాకాశంలో అద్భుత దృశ్యం ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు

**న్యూఢిల్లీ:** వినీలాకాశంలో ఈ నెల 22న అద్భుత దృశ్యం ఆవిష్కృతం కాబోతున్నది. ఒకే వరుసలోకి ఆరు గ్రహాలు వచ్చి కనువిందు చేయనున్నాయి. ఆయా గ్రహాలు ఎలాంటి బైనాక్యులర్ల సహాయం లేకుండానే నేరుగా చూసేందుకు అవకాశం ఉంటుంది. ఈ నెల 22వ తేదీ నుంచి 31 వరకు గ్రహాలు ఒకో వరుసలోకి రాబోతున్నాయి. గ్రహాలు ఒకేవరుసలో చాలా అరుదుగా కనిపిస్తాయి. గ్రహాలు ఒకే వరుసలోకి రావడాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్‌గా ఖగోళ నిపుణులు పేర్కొంటున్నారు. శుక్రుడు, అంగారకుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్ గ్రహాలు ఒకే వరుసలోకి రానున్నాయి. చాలా అరుదుగా గ్రహాలన్నీ ఒకే వరుసలోకి వస్తుంటాయి. ఈ దృగ్విషయాన్ని ప్లానెటరీ అలైన్‌మెంట్, పరేడ్ ఆఫ్ ప్లానెట్స్‌గా పిలుస్తుంటారు. వాస్తవానికి గ్రహాలకు మధ్య భారీగానే దూరం ఉంటాయి. గ్రహాలు ఏవీ అంతరిక్షంలో వరుస క్రమంలో ఉండవు. కానీ, మనకు భూమిపై నుంచి చూసిన సమయంలో ఒకే వరుసలో దర్శనమిస్తాయి. ఈ దృశ్యాన్ని బైనాక్యులర్స్ ద్వారా చూస్తే మాత్రం మరింత స్పష్టంగా కనిపిస్తాయి. శుక్రుడు, కుజుడు, బృహస్పతి, శని, యురేనస్, నెప్ట్యూన్‌లను చూసేందుకు ఫిబ్రవరి ప్రారంభం ఉత్తమమైన సమయంగా ఖగోళ నిపుణులు పేర్కొంటున్నారు. ఇక మార్చిలో అరుణగ్రహం, బృహస్పతి, యురేనస్, వీనస్, నెప్ట్యూన్, శని, మెర్క్యురీ గ్రహాలు ఒకేవరుసలోకి వచ్చి కనువిందు చేయనున్నాయి. దీన్ని గ్రేట్ ప్లానెటరీ అలైన్‌మెంట్‌గా పిలుస్తారు. ఈ ఖగోళవిందును టెలిస్కోప్ సహాయం లేకుండా చూడొచ్చు. కానీ, స్పష్టంగా నాలుగు గ్రహాలు మాత్రమే కనిపిస్తాయి. నెప్ట్యూన్, యురేనస్ గ్రహాలను చూసేందుకు టెలిస్కోప్ అవసరమవుతుంది. సూర్యాస్తమయం తర్వాత రాత్రి 8.30 గంటల నుంచి ఆకాశంలో ఈ అద్భుత దృశ్యం ఆవిష్కృతమవుతుంది. ఆ సమయంలోనే అన్ని గ్రహాలు ఒకేవరుసలో దర్శనమిస్తాయి. రాత్రి 11.30 గంటల తర్వాత మళ్లీ కనిపించవు. కానీ, బృహస్పతి, మార్స్, యురేనస్ గ్రహాలు కనిపిస్తాయి. ఆ తర్వాత మళ్లీ కనిపించకుండా పోతాయి. ఈ నెల 22 నుంచి 31 వరకు ఆయా గ్రహాలను భూమిపై నుంచి నేరుగా చూడొచ్చు. శని, బుధుడు, నెప్ట్యూన్ సూర్యాస్తమయం సమయంలో సూర్యుడికి దగ్గరగా వెళ్తాయి.




## 65 లక్షల మందికి ఆస్తిహక్కు కార్డులు

వ్యాప్తంగా పెద్ద సవాల్. కొన్ని ఏళ్ల క్రితం ఐక్యరాజ్య సమితి (యుఎన్) ఒక సర్వే నిర్వహించింది. పలు దేశాల్లో ఆస్తి హక్కులకు సంబంధించిన చట్టబద్ధ పత్రాలు జనం వద్ద లేవని ఆ సర్వే వెల్లడించింది. దారిద్య్ర నిర్మూలనకు ఆస్తి హక్కులు ముఖ్యం అని యుఎన్ స్పష్టం చేసింది' అని మోడీ తెలియజేశారు. గ్రామాల్లో ఆస్తి ఒక 'వ్యర్థ మూలధనం' అని, దానితో ప్రజలు ఏమీ చేయలేరని, వారి ఆదాయం పెంపునకు అది తోడ్పడదని ప్రముఖ ఆర్థికవేత్త ఒకరు అభిప్రాయం వ్యక్తం చేశారని ప్రధాని చెప్పారు. 'భారత్‌పై ఈ సవాల్ ప్రభావం పడింది. గ్రామాల్లో ప్రజల వద్ద లక్షలాది రూపాయలు విలువ చేసే ఆస్తి ఉంది, కానీ వారి వద్ద ఆ ఆస్తి పత్రాలు లేవు. వివాదాలు ఉన్నాయి, ఆస్తులు లాక్కున్నారు, తుదకు బ్యాంకులు సైతం దానిపై రుణాలు ఇవ్వడం లేదు' అని ఆయన వివరించారు. 'పూర్వపు ప్రభుత్వాలు దాని గురించి ఏదైనా చేయడానికి చర్యలు తీసుకున్నాయి. కానీ అంతగా ఏదీ జరగలేదు' అని ఆయన చెప్పారు. దళితులు, వెనుకబడిన తరగతులవారు, ఆదివాసీలు దీని వల్ల దారుణంగా నష్టపోయారని మోడీ తెలిపారు. 'చట్టబద్ధమైన ఆస్తి హక్కులు పొందిన తరువాత లక్షలాది మంది ప్రజలు రుణం తీసుకున్నారు. తమ వ్యాపారాలు ప్రారంభించేందుకు వారు ఈ డబ్బు ఉపయోగించు కున్నారు. వారిలో అనేక మంది రైతులు, వారికి ఈ ఆస్తి కార్డులు ఆర్థిక భద్రతకు గ్యారంటీ' అని మోడీ చెప్పారు. స్వమిత్వ, భూ ఆధార్ గ్రామాల అభివృద్ధికి పునాది అవుతాయని కూడా ప్రధాని మోడీ తెలిపారు. కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ 'లలన్', సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ భాఘెల్, కార్యదర్శి వివేక్ భరద్వాజ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు సిఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు వర్చువల్‌గా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## పెంచి పోషించిన ఉగ్రవాదమే పాక్‌ను దహిస్తోంది

**ముంబయి:** తాను పెంచి పోషించిన ఉగ్రవాదమే ఇప్పుడు క్యాన్సర్‌లా దహించి వేస్తోందని పాకిస్థాన్‌పై భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ మరోసారి విరుచుకుపడ్డారు. ఉగ్రవాదాన్ని 'క్యాన్సర్' వ్యాధితో పోల్చిన ఆయన.. పాక్ పెంచి పోషించిన ఉగ్రవాదం ఇప్పుడు ఆ దేశ ప్రజలనే కబళిస్తోందని విమర్శించారు. ముంబయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్.. దాయాదిపై విమర్శలు గుప్పించారు. ' మన పొరుగున ఉన్న పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోంది. అదే ఇప్పుడు వారి పాలిట శాపమైంది. అది క్రమంగా ఆ దేశ రాజకీయాల్లోకి ప్రవేశిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని అణచివేయాలని భారత్ సహా పలుదేశాలు కోరుతున్నాయి.' అని జైశంకర్ తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి వెనుకబాటుకు తావివ్వకూడదని సూచించారు. పాశ్చాత్య విధానానికి భారత్ వ్యతిరేకమైనప్పటికీ.. వ్యూహాత్మక ప్రయోజనాల కోసం మద్దతిస్తుందని పేర్కొన్నారు. ఆయుధీకరణ విషయంలో భారత్ స్వావలంబన పెంచుకోవాల్సిన అవసరముందన్నారు. భారత్‌ను 'విశ్వబంధు'గా అభివర్ణించిన జైశంకర్.. స్నేహాన్ని పెంచుకుంటూ, సమస్యలను తగ్గించుకుంటూ ప్రపంచ వేదికపై భారత్ ఓ నమ్మకమైన భాగస్వామిగా వ్యవహరిస్తోందని చెప్పారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. పరస్పర

గౌరవం, ప్రయోజనాలు, సుహృద్భావ సంబంధాలు అనే మూడు అంశాలే భారత దౌత్య విధానమని స్పష్టం చేశారు. గత పదేళ్లలో వివిధ దేశాలతో జరిగిన ఒప్పందాలు, ప్రపంచ వేదికలపై భారత్‌కు దక్కిన గుర్తింపే అందుకు నిదర్శనమని చెప్పారు.

### కుంభమేళాకు పెరుగుతున్న భక్తజన తాకిడి

ప్రయాగ్‌రాజ్: కుంభమేళా జరుగుతున్న త్రివేణీ సంగమ తీరం భక్తకోటితో నిండిపోతోంది. కనుచూపుమేర ఎటుచూసినా భక్తుల పుణ్యస్నానాలే కనిపిస్తున్నాయి. రోజూ రెండుకోట్లకు తగ్గకుండా భక్తులు వస్తున్నట్లుగా అంచనా వేస్తున్నారు. మరీ ముఖ్యంగా.. విదేశీయులు సైతం కాషాయ వస్త్రాలు, రుద్రాక్షలు ధరించి పుణ్యస్నానాలు చేస్తున్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న ఆధ్యాత్మిక సంగమం ఒక విశ్వ సంబరంగా మారింది. నదీ స్నానం సర్వ పాప హరణం అని హిందూ ధర్మశాస్త్రం చెబుతోంది. అందులోనూ పరమ పవిత్రమైన గంగా నది, తోడుగా యమున, అంతర్వాహినిగా సరస్వతి ఒకేచోట సంగమించే ప్రదేశంలో నదీ స్నానం ఆచరించడం జన్మజన్మల పాపాలను హరిస్తుందనేది హిందువుల విశ్వాసం. పైగా.. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా ఇది. ఇప్పుడు తప్పితే . మళ్లీ

ఇలాంటి మహా కుంభమేళాలో పాల్గొనడం దాదాపుగా అసాధ్యం. అందుకే.. పుణ్యస్నానాలు చేసేందుకు భక్తులు పోటెత్తుతున్నారు. అందులోనూ, మకర సంక్రాంతి నుంచి ఉత్తరాయణ పుణ్యకాలం రావడంతో.. వివిధ వర్గాలకు చెందిన 13 అఖాడాలు మహాకుంభమేళాకు వచ్చాయి. ఈ అఖాడాలు తెల్లవారుజామున 3 గంటలకు బ్రహ్మముహూర్తంలో అమృత స్నానాలు ప్రారంభించేస్తున్నారు. ఏరోజు కూడా కోటిన్నరకు తగ్గకుండా భక్తులు అమృత స్నానాలు ఆచరించినట్లు మహా కుంభమేళా అధికారులు ప్రకటించారు. దాదాపు 10 వేల ఎకరాల కుంభనగర్‌లో ఎటుచూసినా భక్తగణమే కనిపిస్తున్నారు. సంక్రాంతి తరువాత వచ్చే ఉత్తరాయణ పుణ్య తిథి.. ఫిబ్రవరి 3వ తేదీన వచ్చే వసంత పంచమి. ఆ రోజు కూడా భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఇక ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది విదేశీయుల గురించి. సామాన్యులు, సాధువులు, అఖాడాలతో కలిసి పుణ్యస్నానం ఆచరించేందుకు అమెరికా, యూరప్, ఇతర దేశాల నుంచి తరలి వస్తున్నారు. బహుశా తాము గత జన్మలో భారత్‌లో పుట్టి ఉంటామంటూ సగర్వంగా చెప్పుకుంటున్నారు. త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేయడం తమకు దక్కిన వరం అని సంబరపడిపోతున్నారు ఫారెనర్స్. పైగా.. ఏర్పాట్లు కూడా అంతే ఘనంగా చేసింది యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం. ఈసారి 40 కోట్ల మంది వస్తారనే అంచనాలతో.. అంతకు తగ్గట్టుగానే ఏర్పాట్లు చేశారు. ఇక సంధ్యాసమయంలో త్రివేణీ సంగమం ఘాట్ వద్ద నదీమతల్లికి ఇచ్చే హారతుల్ని చూసేందుకు రెండు కళ్లూ చాలడం లేదు.

# రోడ్డు ప్రమాదాల పై అవగాహన కలిగి ఉండాలి

## రోడ్డు నియమ,నిబంధనలను తప్పక పాటించాలి: జిల్లా రవాణా శాఖ అధికారి జి.సురేష్ రెడ్డి



**సూర్యాపేట,జనవరి 18,మన సాక్షి:**

రోడ్ల పై జరిగే వాహనాల ప్రమాదాల పై ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని జిల్లా రవాణా శాఖ అధికారి జి సురేష్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ సుధాకర్ పి. వి.సి.ఫ్యాక్టరీలో పని చేస్తున్న సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే వ్యక్తితో పాటు , పక్కన ఉన్న వ్యక్తి తప్పనిసరిగ సీటు బెల్టు ధరించడం ద్వారా ప్రమాదాలను నివారించుకోవచ్చు అన్నారు.

వాహనదారులు రోడ్లు దాటేటప్పుడు రోడ్డుకు ఇరువైపులా చూసుకొని రోడ్డు దాటాలని చెప్పారు.ప్రభుత్వం నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పక ఆచరించాలని తెలిపారు. వాహనదారుడు తన వాహనాన్ని పార్కు చేసేటప్పుడు నిర్దేశిత పార్కింగ్ ప్రదేశంలో ప్రజలకు, ఇతర వాహనాలకు ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ చేయాలని కోరారు. వాహనాల లైట్లను లైట్ ను ఎక్కువ కాంతివంతంగా లేకుండా చూసుకోవాలని చెప్పారు.

వాహనాలు యూటర్న్ తీసుకునేటప్పుడు ప్రమాదాలను నివారించడానికి సిగ్నల్ ఇస్తూ, ముందు వెనక చూసుకొని నెమ్మదిగా వెళ్లాలని తెలిపారు. క్రమం తప్పకుండా మెయింటెనెన్స్ సరిగ్గా చూసుకోవాలని అన్నారు. అవగాహన కార్యక్రమంలో సుధాకర్ పివిసి కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మీ లామహదేవ్ ఈ కార్యక్రమంలో మోటార్ రవాణా అధికారి జయప్రకాష్ రెడ్డి,ఏ ఆదిత్య, వెంకటేష్ ,సహాయ వాహన అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీ సర్వేలను పూర్తి చేయాలి



**పీఏపెల్లి,జనవరి 18,మన సాక్షి:**

కొత్త రేషన్ కార్డుల జారీ కోసం తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ గుర్తించిన లబ్ధిదారుల వివరాలను గ్రామపంచాయతీ వారిగా పంచాయతీ కార్యదర్శులు సర్వే చేస్తున్నారు.ఇందులో భాగంగా దేవరకొండ ఆర్డిఓ పెద్ద అడిశర్లపల్లి మండలంలోని దుగ్యాల అక్కంపల్లి గ్రామపంచాయతీ లను సందర్శించి పరిశీలించారు. రేషన్ కార్డుల జారీ సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రమణారెడ్డితో పాటు మండల ప్రత్యేక అధికారి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**శాలిగౌరారం,జనవరి 18,మన సాక్షి:**

శాలిగౌరారం మండలం మాదారం గ్రామానికి చెందిన జేరిపోతుల సంతోష్ తండ్రి జేరిపోతుల పెద్ద మల్లయ్య అనారోగ్యంతో మరణించారు. శనివారం పెద్ద మల్లయ్య దశదినకర్మను మాదారంలోని ఎంఎం రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు .ఈ సందర్భంగా జేరిపోతుల సంతోష్ చిన్ననాటి స్నేహితులు (2007-2008) పదవ తరగతి కి చెందిన వారు పెద్ద మల్లయ్య దశదినకర్మలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం స్నేహితుడికి అండగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వేముల గోపీనాథ్ తీగల గోవర్ధన్ నోముల ప్రదీప్ , గద్దగూటి మహేష్ ,శ్రీలం శీను, కట్లకుంట్ల రవి మెట్టు దామోదర్, నోముల మధు , జేరిపోతుల నరేష్, జానీ పాషా ,లింగస్వామి ,సురేందర్, రాజు ,తదితరులు ఉన్నారు.

# సియోను ప్రార్థన మందిరంలో సువార్త ఉజ్జీవ కార్యక్రమం



**రామసముద్రం, జనవరి18,మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా మండలంలోని చంబకూరు గ్రామపంచాయతీ కేంద్రంలోని సీయోను ప్రార్థన మందిరంలో శనివారం పాస్టర్ జాన్ రెవిరెంట్ ఆధ్వర్యంలో సువార్తికుడు పాస్టర్ రమేష్ సారథ్యంలో సువార్త ఉజ్జీవకుడు వంటి గొప్ప కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సువార్తికుడు రమేష్, ప్రసంగీకులు, సేవకులు మాట్లాడుతూ దేవుని బిడ్డలైన క్రిస్టియన్ సోదరులకు, మరియు ప్రజలందరికీ నూతన సంవత్సరం సందర్భంగా పరిశుద్ధుడైన ఏసుప్రభువు యొక్క దీవెనలు కలిగి ఉండాలని ప్రార్థనా కార్యక్రమాలు నిర్వహించారు. వాగ్దానములు నెరవేర్చుట,దురాత్మగ్రస్తులకు, వ్యాధిగ్రస్తులకు,స్వస్థతలు ఏర్పరిచారు. ఈ కార్యక్రమంలో సువార్తికుడు రమేష్, స్థానిక చర్చి పాస్టర్ జాన్ రెవిరెంట్, జలదక్క, దీన్నిమీద హరిజనవాడ పాస్టర్ జోసెఫ్, జాన్ పాస్టర్ కుమారుడు జోసెఫ్, మదనపల్లి సీనియర్ పాస్టర్స్, ప్రసంగికులు సేవకులు పాల్గొన్నారు.

# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

**సూర్యాపేట,జనవరి 18,మన సాక్షి:**




76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం ఐడిఓసి ప్రదాన సమావేశ మందిరం నందు జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 76వ గణతంత్ర వేడుకలను స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించుటకు అధికారులు ముందు ప్రణాళికలు రూపొందించుకొని సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల పై స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులతో సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, అధికారులకు,సిబ్బందికి ఉత్తమ ప్రశంసా పత్రాలు ఇచ్చుటకు గాను సంబంధిత శాఖాధిపతులు తమ సిబ్బంది పేర్లను 21తేది కల్లా పంపించాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుచున్న 6 గ్యారంటీ పథకాల ప్రచారంపై శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, మున్సిపల్ శాఖ త్రాగునీరు, శానిటేషన్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జనార్ధన్ రేడ్డి , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సాగు కు అనుకూలంగా లేని భూముల పై సర్వే ఏడీఏ బీ.సరిత

**నేలకొండపల్లి, జనవరి 18 మన సాక్షి:**



సాగుకు అనుకూలంగా లేని భూములను గుర్తించేందుకు సర్వే చేపట్టినట్లు కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు బీ.సరిత పేర్కొన్నారు. మండలం లోని నింగారెడ్డి పాలెం, కట్టుకాచారం లో శనివారం పర్యటించారు. సాగుకు అనుకూలంగా లేని గుట్టలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... ప్రభుత్వ ఆదేశాల మేరకు సాగు కు యోగ్యం లేని భూములను గుర్తించేందుకు క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టినట్లు తెలిపారు. రెవిన్యూ, వ్యవసాయ శాఖ జాయింట్ గా సర్వే ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ నెల 16 నుంచి సర్వే శర వేగంగా సాగుతుందని పేర్కొన్నారు. సాగుకు అనుకూలంగా లేని భూముల కు రైతు భరోసా ఇచ్చేది లేదని అన్నారు. సాగుకు అనుకూలంగా ఉన్న భూములకు మాత్రమే పథకం వర్తిస్తుందని అన్నారు. గ్రామ స్థాయిలో కస్టర్ వారీగా సర్వే చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా భూములను గుర్తించిన అనంతరం తహశీల్దార్ లు, ఏవో లు కలిసి చర్చించి పూర్తి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలో ఫిర్యాదు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి యం.రాధ, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ బీ.రవి, ఏఈవో లు అరవింద్, శిరీష, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ దివస్ కార్యక్రమం



**రామసముద్రం,జనవరి 18, మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం మండలం లో ముమ్మరంగా జరిగింది. ప్రతినెలా మూడవ శనివారం రోజున ఈ కార్యక్రమంల నిర్వహించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఎంపీపీ కుసుమకుమారి, ఎంపీడీవో భానుప్రసాద్, ఎంఈఓ హేమలత, ఏపిఎం సాంబశివ, మెడికల్ ఆఫీసర్ లీల, ఏఓ మోహన్ కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు మండల కార్యాలయం నుండి ర్యాలీగా వెల్లి అంబేద్కర్ సర్కిల్ లో మానవహారం నిర్వహించారు.. ఆయా ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలను శుభ్రం చేశారు..ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిఆర్పిలు దామోదరం, హరి ఆచారి, నాగరాజు, రామాంజులు, అనిత , శ్రీనివాసులు, ప్రమీలమ్మ, వెలుగుసమాఖ్య సిబ్బంది, మెడికల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు



**చింతపల్లి,జనవరి 18,మన సాక్షి:**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు జాతి ముద్దుబిడ్డ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా చేసిన సేవలు చిరస్మరణీయమని తెలుగు యువత రాష్ట్ర నాయకులు డాక్టర్ పొట్ట బత్తుల విజయ కుమార్, తెదేపా సీనియర్ నాయకులు ఉప్పల రమేష్ లు అన్నారు. శనివారం చింతపల్లి మండల పరిధిలోని( మాల్ ) వెంకటేశ్వర్ నగర్ గొడకొండ్లలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా చింతపల్లి మండల టిడిపి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు ఉమ్మడి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నందమూరి తారక రామారావు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు అరటి పండ్లు బ్రెడ్డు ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, సిద్దగోని నరసింహ గౌడ్, దోటి సంతోష్, రామకృష్ణ, యాదయ్య చారి, అబ్బయ్య గౌడ్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ విజేతలకు బహుమతులు ప్రధానం



**చింతపల్లి,జనవరి 18,మన సాక్షి:**

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుందని, బిఆర్ ఎస్ మండల నాయకులు గండేటి వెంకటయ్య, సాయి రెడ్డిగూడెం మాజీ సర్పంచ్ కేశగొని రవీందర్ గౌడ్ లు అన్నారు. శనివారం సాయి రెడ్డిగూడెం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన క్రికెట్ పోటీలలో పాల్గొని విజేతలైన క్రికెట్ క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా నాలుగు టీంలు ఈ క్రికెట్ పోటీలలో పాల్గొనగా, సాయి రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ప్రైమర్ లీగ్ మొదటి విజేత ఎస్ ఆర్ జి హిట్టర్స్ 15 వేల రూపాయల షీల్డ్ కప్పును గండేటి శివ టీం అందుకుంది. మొదటి బహుమతి దాతగా సాయి రెడ్డిగూడెం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు గండేటి వెంకటయ్య అందజేశారు. ద్వితీయ బహుమతిని యాచారం వెంకటేష్అందుకున్నారు. ద్వితీయ బహుమతికి 7500 సాయి రెడ్డిగూడెం మాజీ సర్పంచ్ కేశగోని రవీందర్ గౌడ్ అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది సీరియస్ గా గండేటి రాజుకు 20116లు నగదు బహుమతి అందజేశారు. అదేవిధంగా క్రీడాకారులకు టీ షర్టు అందజేసిన దాత మునుకుంట్ల సైదులు గౌడ్, క్రికెట్ కిట్టు అందజేసిన దాతలు యాచారపు వెంకటేష్, బొడ్డు శేఖర్ లు సహకరించారు. అదేవిధంగా క్రీడాకారులకు షీల్డ్ దాతలు ఆర గంటి సైదులు, కేశగోని సతీష్, భూమిపల్లి ఆంజనేయులు సంక్రాంతి పండగ క్రీడలకు సహకరించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు మొదటి బహుమతి విజేత కెప్టెన్ గండేటి శివ, ద్వితీయ బహుమతి విజేత కెప్టెన్ యాచారం వెంకటేష్, క్రీడాకారులు జి సాయి, బి శివ, ఎం చంటి, శ్రవణ్, ఎస్ గిరి, పి రాజు, జి మహేష్, పి శ్రీకాంత్ కే సందీప్, ఎం రాకేష్, వై గణేష్, గ్రామ పెద్దలు క్రీడాకారులు క్రీడా విజేతలు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయం అభివృద్ధి కి పాలకవర్గం కృషి చేయాలి



**నేలకొండపల్లి, జనవరి 18 మన సాక్షి:**

దేవాలయం అభివృద్ధి కి నూతన పాలకవర్గం కృషి చేయాలని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సూచించారు. మండల కేంద్రంలో రెడ్డిమల్ల బాబురెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐఎన్టీయుసీ జెండా ను శనివారం ఆవిష్కరించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం పాలకవర్గం చైర్మన్ గా కనమర్లపూడి రమేష్, సభ్యులు గా అనంతు సత్యనారాయణ. కొండబాల రాంబాబు, కైలాసపు కోటేశ్వరి, సీతారాములు, పి.సత్యం లు ప్రమాణా స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ భూముల పరిరక్షణ కు పాటుపడుతున్నారని అన్నారు. దేవాలయం అభివృద్ధి లో పాలకవర్గం భాగస్వామ్యం కావాలని సూచించారు. దేవాలయం కు భూములు ద్వారా, ఇతరత్రా ద్వారా వచ్చే ఆదాయం ను పెంపొందించి దేవాలయం ను మరింత అభివృద్ధి పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈవో శ్రీకాంత్, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, మాజీ సర్పంచ్లు వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, రెడ్డిమల్ల బాబురెడ్డి, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, కడియాల నరేష్, గుండా బ్రహ్మం, అక్కం ఏడుకొండలు, మామిడిసుభద్ర, గరిడేపల్లి రామారావు, సీతారావమ్మ, జెర్రిపోతుల సత్యనారాయణ, మారుతి కోటి, వడ్డె జగన్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా రైతు భరోసా సర్వే

**కంగ్టి జనవరి 18, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం పరిధిలోని చౌకన్పల్లి, భీమ్రా గ్రామాల శివారులో రైతు భరోసా శనివారం రెవెన్యూ అధికారులు సర్వే ప్రక్రియను చేపట్టారు. గ్రామ చుట్టూ పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూమి, ఇళ్ల నిర్మాణం, ఖాళీ స్థలాలు, రోడ్లు తదితర సాగుకు యోగ్యత లేని భూములను పరిశీలించి రికార్డులో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వివరాలను సేకరించినట్లు రెవెన్యూ అధికారులు వినోద్, గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు సంతోష్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులు స్వేచ్ఛగా తమ పనులను చేసుకునేలా ఉండాలి

## పోష్ యాక్ట్-23 పైన అవగాహన కల్పించాలి: జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్






**సూర్యాపేట,జనవరి 18,మన సాక్షి:**

జిల్లాలో పనిచేసే మహిళలపై ఎలాంటి లైంగిక వేధింపులకు గురి అయిన వారు అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ నిషేధ పరిష్కార చట్టంపై జిల్లా సమైక్య మహిళలకు మండల సమైక్య మహిళలకు ఎన్జీవోలకు మహిళా ఉద్యోగులకు మహిళా శిశు సంక్షేమ శాఖ లోని మహిళా సాధికారత కేంద్రం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ మాట్లాడుతూ మహిళలు స్వేచ్ఛగా తమ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలన్నారు పదిమంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉన్న ప్రభుత్వ ప్రైవేటు సంఘటిత అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న ఉన్నచోట మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు నిరోధించడానికి మహిళలు ధైర్యంగా వారి పనులు వారు చేసుకోవడానికి అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ప్రతి శాఖ అధికారి హోటల్స్ షాపింగ్ మాల్స్ ప్రైవేట్ హాస్పిటల్స్ నన్ను కూడా కమిటీలను ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 10 మంది కంటే తక్కువ ఉన్న ప్రభుత్వ , ప్రైవేట్ సంస్థలలో చెందినవారు ఎలాంటి వేధింపులు జరిగిన జిల్లా స్థాయిలో ఉన్న స్థానిక ఫిర్యాదుల కమిటీ లో ఫిర్యాదు చేసుకొనవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ శ్రీవాణి మాట్లాడుతూ మహిళ ఉద్యోగి నెల ఇష్టానికి వ్యతిరేకంగా ఉండే ఎటువంటి లైంగిక చర్య అయిన పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల కిందికి వస్తుందని సెక్రటరీ శ్రీవాణి తెలిపారు. మహిళలు తమ ఫిర్యాదులను అంతర్గత ఫిర్యాదుల కమిటీ కి అందజేయాలని తెలిపారు.

వేధింపులకు గురైన మహిళల దరఖాస్తులను 90 రోజులలో ఐసి కమిటీ మెంబర్లు పరిష్కరించడం జరుగుతుందని సెక్రటరీ తెలిపారు. అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఉండి (ప్రభుత ,ప్రైవేటు) అధికారి ద్వారా జరిగిన లైంగిక వేధింపులకు గురి అయిన ఎడల స్థానిక ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఫిర్యాదు చేసే మహిళల యొక్క ప్రతి విషయాన్ని గోపయ్యగా ఉంచబడతాయని ఆమె తెలిపారు సంఘటన జరిగిన వెంటనే ఫిర్యాదు చేయవచ్చని ఆమె పేర్కొన్నారు. అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఈ యొక్క సభ్యుల బాధ్యతలను వివరించడం జరిగింది వేధింపులకు గురి అయిన మహిళ మూడు నెలల కాలం లోపు ఫిర్యాదు చేసుకోవాలని ఆమె తెలిపారు జిల్లాలో ఉన్న ఎన్జీవోలు అందరూ జిల్లా మహిళా సమైక్యలు కూడా మహిళా చట్టాలపై మహిళలందరికీ అవగాహన పరచాలని ఆమె తెలిపారు. మహిళలకు వికలాంగులకు పిల్లలకు ఉచిత న్యాయ సేవలు అందించబడతాయని దానికి టోల్ ఫ్రీ నెంబర్ 15100 ఫోన్ చేయవచ్చని ఆమె పేర్కొన్నారు.

విద్యార్థులు అమ్మాయిలు తెలియని వ్యక్తులతో అస్సలు మాట్లాడవద్దని సోషల్ మీడియా ఇది వాడు రావట్లే సోషల్ మీడియా ఇంస్టాగ్రాము లలో వచ్చే ఫేక్ సమాచారాలకు సమాధానం ఇవ్వవద్దని ఆమె విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ నరసింహారావు, ఏసీడీపీఓ రూప, స్థానిక ఫిర్యాదుల కమిటీ చైర్మన్ శిరీష, సభ్యులు లత ,అనసూయ, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ చైతన్య నాయుడు ,జండర్ స్పెషలిస్టులు రేవతి, వినోద్, తేజస్విని, క్రాంతి, సఖి సిబ్బంది ,ఎన్జీవోలు, డిఎల్ఎస్ఎ సభ్యులు పాల్గొన్నారు.

# పీఎం జీవనజ్యోతి బీమా చెక్కు అందజేత

## మేనేజర్ కే.మహేందర్



**కంగ్టి, జనవరి 18, మన సాక్షి:**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వద్ద మహిళ లబ్ధిదారుకు మంజూరైన పీఎం జీవనజ్యోతి భీమా చెక్కును బ్రాంచ్ మేనేజర్ కే. మహేందర్ శనివారం అందజేశారు. కొంతకాలం కిందట తడ్కల్ గ్రామానికి చెందిన భగవాన్ సలీం మృతి చెందాడు. బ్యాంకులో ఈయనకు బీమా ఉండడంతో ఆయన నామిని భార్య కనీష్ బేగంకి రూ.2 లక్షల చెక్కు ఇచ్చారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. తడ్కల్ బ్యాంకులో ఐదు మంది లబ్ధిదారులకు చెక్కులు అందించినట్లు తెలిపారు. బ్యాంకులో ఖాతా ఉన్నవారు ప్రతి ఒక్కరు సంవత్సరానికి రూ.436 ప్రీమియం చెల్లించి ఈ పథకంలో చేరవచ్చు అన్నారు. పీఎం జీవన్ జ్యోతి బీమాకు అర్హతలు సేవింగ్స్ బ్యాంక్ ఖాతా కలిగి ఉన్న 18-50 సంవత్సరాల వయస్సు గల వ్యక్తులు ఈ పథకానికి అర్హులు, 50 ఏళ్ల పూర్తి కాకుండానే పథకంలో చేరిన వ్యక్తులు ప్రీమియం చెల్లించిన తర్వాత 55 ఏళ్ల వయసు వరకు జీవిత బీమా కొనసాగుతుందన్నారు. వినియోగదారులు కావాలనుకుంటే ఆటో డెబిట్ సౌకర్యాన్ని పెట్టుకోవచ్చు . ప్రతి ఏటా నగదు ఆటో డెబిట్ అవుతాయి. ఈ పథకాన్ని ఉండాలంటే బ్యాంకు ఖాతాలో పొదుపు ఖాతాను కలిగి ఉండాలి అని తెలిపారు. బ్యాంక్ ఖాతా కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని చదివినయం చేసుకోవాలని బ్యాంక్ మేనేజర్ కోరారు.

# స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే సంక్షేమ పథకాలు

**టేక్మాల్ జనవరి18 మన సాక్షి**



స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాల సర్వే పేరుతో ఆశ చూపుతోందని జిల్లా యువత కార్యదర్శి నాయికోటీ భాస్కర్ ఆరోపించారు. ఈ సందర్భంగా టేక్మాల్ మండల కేంద్రంలో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను నెరవేరుస్తామని ప్రకటించారు. కానీ ఏడాది పాలన పూర్తి చేసుకున్నప్పటికీ ఆరు గ్యారెంటీలు 420 హామీలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎకరానికి ₹15,000/- రైతు భరోస,. పెంక్షన్ రూ.4000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం భయపెట్టి దౌర్జన్యాలు చేస్తే భయపడే ప్రసక్తే లేదని అన్నారు. ఆరు గ్యారంటీలు ఇచ్చే వరకు ప్రశ్నిస్తూనే ఉంటాం. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల పక్షన పోరాడుతున్న ప్రతిపక్ష నాయకులపై సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలకు కేరాఫ్ గా మారాడని విమర్శించారు. జనవరి 26 నుంచి సంక్షేమ పథకాలను అమలు చేయబోతున్నట్లు ప్రకటించడం ప్రజల దృష్టిని ఇందిరమ్మ ఇళ్ల పేరుతో గ్రామాల్లో సర్వేలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు..

# మంచంలోనే సజీవదహనమైన వృద్ధుడు

**నేలకొండపల్లి, జనవరి 18 మన సాక్షి:**



ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన బత్తిని వెంకులు (75) అనే వృద్ధుడు తను పడుకున్న మంచంలోనే మంటలకు ఆహుతైయ్యాడు. శనివారం తన కుటుంబ సభ్యులు వ్యవసాయ పనులకు వెళ్లారు. ఇంట్లో ఒంటిరిగా ఉన్న వెంకులు...తనకు చుట్ట తాగే అలవాటు ఉండటంతో చుట్ట ను తాగిన తరువాత ఆర్పినట్లుగా భావించి మంచం పైనే పెట్టుకుని ఉండటం వలన మంటలు వ్యాపించి ఉంటాయని.. శరీరం సహకరించక మంచం పై నుంచి లేచే స్థితిలో లేకపోవటం వలన మంటలలో సజీవ దహనమైనట్లు భావిస్తున్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు, మృతదేహం ను సందర్శించి బోరున విలపించారు. గ్రామస్తులు పలువురు ఘటనా స్థలం ను సందర్శించారు. మృతుడు కు ఇరువురు కుమారులు, కుమార్తె ఉన్నారు.

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం..ఇద్దరి మృతి



**సూర్యాపేట,జనవరి 18,మన సాక్షి:**

శుక్రవారం అర్ధరాత్రి హైద్రాబాద్ - విజయవాడ జాతీయ రహదారి ఎన్ హెచ్ 65 పై సూర్యాపేట ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజి మూల మలుపు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న ప్రైవేట్ బస్సుని వెనుక నుండి మరో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా ఐదుగురికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజి మలుపు వద్ద గుంటూరు నుండి హైద్రాబాద్ వెళ్తున్న యోలో ట్రావెల్స్ బస్సు స్పీడ్ బ్రేకర్స్ ఉండటంతో బ్రేక్ వేసి నెమ్మదించి వెళ్తుండగా వెనుక నుండి వేగంగా వచ్చిన జింగ్ ట్రావెల్స్ ప్లస్ బస్సు బలంగా ఢీ కొట్టి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. దీంతో జింగ్ ట్రావెల్స్ బస్సు ముందు అద్దం పగిలి అక్కడే ఉన్న బస్సు క్లినర్ సాయి ప్రమాద ధాటికి బయటికి ఎగిరి బస్సు ముందుకు చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ముందు వెళ్తున్న యోలో ట్రావెల్స్ బస్సులో ప్రయాణిస్తున్న పాషా అనే ప్రయాణీకుడు ప్రమాద కుదుపుకి గుండెపోటుతో మరణించగా మొత్తంగా ఐదుగురు ప్రయాణీకులు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న సూర్యాపేట పట్టణ పోలీసులు సీఐ వీర రాఘవులు ఆధ్వర్యంలో మృతులను , క్షతగాత్రులను సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడకుండా అడ్డంగా ఉన్న బస్సును తొలగించి యధావిధిగా వాహనాలు ప్రయాణించేలా చర్యలు చేపట్టారు . యోలో బస్సు నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని సిఐ వీర రాఘవ తెలిపారు.

# మన సాక్షి ప్రతి అక్షరం..ప్రజల పక్షం: ఎంపిడిఓ సత్తయ్య



**కంగ్టి, జనవరి 18, మన సాక్షి :-**

ప్రతి అక్షరం.. ప్రజల పక్షంగా మన సాక్షి పత్రిక ఉంటుందని ఎంపిడిఓ సత్తయ్య,ఎంపిఓ సుభాష్ తో కలిసి " మన సాక్షి" నూతన 2025 సంవత్సర క్యాలెండర్ ను మండల రిపోర్టర్ జలిల్ రుస్తుం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. శనివారం సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల ఎంపీడీవో కార్యాలయంలో మన సాక్షి నూతన 2025 క్యాలెండర్ విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ మన సాక్షి ఉంటుందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తుందని ప్రజల పక్షమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల చట్టం రిపోర్టర్ వినోద్ రెడ్డి, మండల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**నడిగూడెం,జనవరి 18,మన సాక్షి :**

నడిగూడెం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవరంగుల వీరన్న, పల్లపు నాగేశ్వరరావు, దుర్గారావు, గుడిపల్లి సీతయ్య, చిలికేశ్వరపు లింగరాజు, బూరుగడ్డ తామస్, కొల్లు గణేష్, నరసయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# లక్ష డబ్బులు వేయి గొంతులు సభకు తరలిరావాలి



**మఠంపల్లి,జనవరి 18,మన సాక్షి:**

హైదరాబాదులో ఫిబ్రవరి 7వ తారీకున లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభకు ఎం జె ఎఫ్ సూర్యాపేట జిల్లా తరఫున పూర్తి మద్దతును ప్రకటిస్తుందని ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు అన్నారు. శనివారం మఠంపల్లి లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. లక్ష డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన కు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగ జర్నలిస్టు తరలిరావాలని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలోనే వర్గీకరణ సాధకుడైన మంద కృష్ణన్న నాయకత్వంలో దండోరా సమాన హక్కుల కొరకు పయనమై మానవ హక్కుల దండోరా వేసింది. సమాజానికి మేల్కొలు పైన డప్పు మాదిగ అస్థిత్వ దరువులను మోగించింది. వర్గీకరణ సాధన త్వరిత గతిన అమలుజేయాలనే ఫిబ్రవరి 7న హైదరాబాద్ నగరం నడిబొడ్డున నిర్వహిస్తున్న లక్ష డప్పులు-వేల గొంతులై కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఆయన వెంట ఎం జె ఫ్ సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్, మండల నాయకులు పల్లె సుధాకర్, చిలక సైదులు, దేవపంగు మంగయ్య తదితరులు ఉన్నారు.

# కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కి సన్మానం

**నడిగూడెం,జనవరి 18, మన సాక్షి :**



నడిగూడెం మండలంలో పుట్టి పెరిగి పార్టీకి అన్ని విధాలుగా కష్ట పడి అండదండలుగా ఉండి పార్టీ కోసం ఎంతో కృషి చేసి గెలుపు కోసం కూడా ఎన్నో కష్టాలను అనుభవించి నందుకు ఫలితంగా గుర్తించిన కోదాడ ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎన్నుకోవడం చాలా అర్షదగ్గ విషయం అని మన సాక్షి పత్రిక విలేఖరి ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్ పోలంపల్లి నరసింహారావు చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ ను శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. మరి ముందు రోజుల్లో కూడా మంచి మంచి పదవులు అధిరోహించాలని కోరారు.

# ప్రపంచం నలుమూల చాటిన నందమూరి తారక రామరావు

**శేరిలింగంపల్లి ( జనవరి18) మన సాక్షి**



తెలుగు జాతి కీర్తిని ప్రపంచం నలుమూల చాటిన తెలుగు వెలుగు నందమూరి తారక రామరావు అని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ,టిడిపి పొలిటీబ్యూరో సభ్యులు,ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టిడి జనార్ధన్ నర్సింహ రెడ్డి లు అన్నారు. టీడీపీ వ్యవస్థాపకుడు,దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని మియపూర్ డివిజన్ పరిధిలోని మియపూర్ మెట్రో డిపో రోడ్డులోని త్రివేణి సర్కిల్ హుడా మయూరి నగర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి వారు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు భాషకు,తెలుగు వారికి ఓ గుర్తింపు తీసుకొచ్చిన మహానాయకుడు ఎన్టీఆర్ అని,నటుడిగా ప్రస్థానం మొదలుపెట్టి టాప్ హీరోగా తెలుగు సినీ పరిశ్రమను ఏలి అనంతరం ప్రజలకోసం రాజకీయాల్లోకి వచ్చి వారి సమస్యలు తెలుసుకొని సీఎంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించి ఎంతోమందికి దైవంలా నిలిచారు,ఆయన మరణించి కొన్ని సంవత్సరాలు అవుతున్నా ఇప్పటికి ఆయన్ని తలుచుకుంటున్నామంటే ఆయన సాధించిన విజయాలు,చేసిన మంచి పనులు అలాంటివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూన సత్యం గౌడ్,బలింగ్ యాదగిరి గౌడ్,ఉరిటి వెంకట్ రావు,మన్నెపల్లి సాంబశివరావు,కావూరి ప్రసాద్,నాగేశ్వరరావు,కనకమామిడి నరేందర్ గౌడ్,కొడాలి శ్రీధర్,రాజేష్,నల్లమల రమేష్,వేమూరి సాంబశివరావు,యాలమంచి ఉదయ్,రవి కుమార్ గౌడ్,తలూరి రమేష్,ఎస్ఆరకె చౌదరి,కావూరి వినయ్,శశికాంత్,శివ,స్వరూప్,కావూరి మధు' సురేష్,ఆనంద రావు,రాము,వాసు,నర్సింహ రావు,వంశీ,ప్రభాకర్ రావు,భరత్,శివనంద్ రెడ్డి,సురేష్,వెంకటేష్,లక్ష్మీ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ యువత జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలి: మున్సిపల్ కౌన్సిలర్ చిట్టిబాబు

## జోగిపేటలో మాజీమంత్రి రాజనర్సింహ క్రికెట్ పోటీలు ప్రారంభం

**అందోలు,జనవరి 18, మనసాక్షి :**



గ్రామీణ యువత జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని అందోలు%-%జోగిపేట మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు(సత్యనారాయణ) అన్నారు. శనివారం జోగిపేటలోని గ్రీన్‌ఫీల్డ్ క్రీడా మైదానంలో మాజీ మంత్రి కీఃశే రాజనర్సింహ మెమోరియల్ క్రికెట్ పోటీలను కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ఆయన మాట్లాడుతూ యువకుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంచడంతోపాటు ప్రోత్సహించేందుకు ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడల ద్వారా మానసిక ప్రశాంతత లభించడంతో పాటు శారీరక ధృడత్వం కలుగుతుందన్నారు.

క్రీడా రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఇప్పటికే గ్రామీణ క్రీడాకారుల కోసం సీఎం కప్ పోటీలు, ఎస్‌జిఎస్ వంటి క్రీడలను నిర్వహించినట్లు గుర్తు చేశారు. ప్రస్తుత మంత్రి దామోదర రాజనర్సింహ తండ్రి మాజీ మంత్రి రాజనర్సింహ పేర మెమోరియల్ క్రికెట్ టౌర్నమెంట్‌ను ఏర్పాటు చేసామన్నారు. ఈనెల 26వ తేది వరకు జరిగే ఈ పోటీలకు వివిధ గ్రామాల నుంచి 20 క్రికెట్ టీంలు పాల్గొంటున్నట్లు తెలిపారు. కీఃశే రాజనర్సింహ అందోలు నియోజకవర్గానికి మూడు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, పనిచేసారన్నారు. డాకుర్, పోసానిపేట్ జట్ల మధ్య జరిగే ప్రారంభపోటీని టాస్ వేసి ప్రారంభించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.20వేల నగదు, ద్వితీయ బహుమతి రూ.10వేల నగదు, మ్యాన్ ఆఫ్ ది టోర్నీకి నగదు రూ.2వేలు, బెస్ట్‌బ్యాట్స్‌మెన్, బౌలర్‌లకు వెయ్యి రూపాయల చొప్పున నగదు బహుమతులను అందజేయబడుతుందని తెలిపారు. ఆటల్లో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించినప్పుడే విజయం మన చెంతకు చేరుతుందన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు హర్షద్, అఖిల్, హరినాథ్, అశోక్, కాజా, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21 నుంచి గ్రామ సభలు

**నిజామాబాద్ జిల్లా : భీంగల్ జనవరి 18: మన సాక్షి**



భీంగల్ మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సంతోష్ కుమార్ తెలిపారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు మండలంలోని 27 గ్రామాల పంచాయతీలలో సభలు నిర్వహిస్తామన్నారు. ఈ గ్రామ సభల ద్వారా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక చేస్తామన్నారు. గ్రామ సభలను సంబంధిత అధికారులు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**అడవిదేవులపల్లి,జనవరి 18,మన సాక్షి:**

మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో మాజీ ముఖ్యమంత్రి తెలుగు ప్రజల ఆరాధ్య దైవం పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మున్నా వెంకటేశ్వర్లు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మున్నా వెంకటేశ్వర్లు,పచ్చిపాల సైదయ్య,అన్నపు వెంకటేశ్వర్లు, సాయం సైదయ్య,పేర్ల రాజలింగం, పెద్దింటి గోవింద్రాజు,మొగిలి సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పీఎం నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**నిజామాబాద్ జిల్లా : భీంగల్ జనవరి 18: మన సాక్షి**

గత మూడు రోజుల క్రితం జాతీయ పసుపు బోర్డు నిజామాబాద్ కేంద్రంగా ప్రారంభమైన సందర్భంగా ఈరోజు బడా భీంగల్ గ్రామంలో బిజెపి కార్యకర్తలు రైతులు ప్రధానమంత్రి మోడీ మరియు పసుపు బోర్డు నిజామాబాద్ కు రావడానికి కృషి చేసిన పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కు మరియు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.... ఈ సందర్భంగా బడా భీంగల్ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్టె లింగం మాట్లాడుతూ దశాబ్దాల నిజామాబాద్ పసుపు రైతుల కళ నెరవేరిన సందర్భం ఇది అని నిజామాబాద్ రైతులందరూ బిజెపి పార్టీకి తమ దీవెనలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు..

## సీసీ రోడ్డు నిర్మాణ పనుల కోసం శంకుస్థాపన




**చింతపల్లి,జనవరి 18,మన సాక్షి:**

ప్రజా సంక్షేమ పాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ మాజీ సర్పంచ్ ఆంగిరేకుల గోవర్ధన్ లు అన్నారు. శనివారం చింతపల్లి మండల పరిధిలోని ( మాల్ ) గొడకొండ్ల గ్రామాల్లోని ఒకటవ వార్డులో 5 లక్షల వ్యాయమంతో సీసీ రోడ్డు నిర్మాణ పనుల కోసం నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలనే ధేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని వారు పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాస భాస్కర్ మద్దెల కృష్ణ గౌడ్, ఆంగిరేకుల శ్రీకాంత్, పాలకూరల్ల కృష్ణ,మహేష్ వీరమల్ల శ్రీను,ముడిగా మల్లేష్ యాదవ్, తలారి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో సినీ స్వరాభిషేకం

### స్వరాభిషేకం నిర్వహించడం అభినందనీయం


**మిర్యాలగూడ, జనవరి 18, మన సాక్షి:**



ఎన్టీఆర్ ఏఎన్నార్ శోభన్ బాబు స్మృతిలో స్వరాభిషేకం నిర్వహించడం అభినందనీయమని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.ఆదివారం మిర్యాలగూడలోని వెంకటేశ్వర స్వామి దేవాలయ కళా ప్రాంగణంలో నిర్వహించనున్న స్వరాభిషేకానికి కళా వేదిక నిర్వాహకులు ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ ఈ నెలలో ఎన్టీఆర్ ఏఎన్ఆర్ శోభన్ బాబు వర్ధంతి జయంతుల సందర్భంగా కళావేదిక వారు వారిని స్మరించుకుంటూ పాటలు వాడడం చాలా గొప్ప విషయమని ఇప్పటివరకు ఏడు స్వరాభిషేకా లు నిర్వహించడం గొప్ప అభినందనీయమని అన్నారు. మిర్యాలగూడ కళావేదిక నిర్వాహకులు ఏలే సత్యనారాయణ శ్రీనివాసచారి, ఎం సత్యనారాయణ చారి, కందుకూరి సుదర్శన్,కే మురలీధర్ లు ఎమ్మెల్యేను కలిసి ఆహ్వానం పలికారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు జనవరి 18 మనసాక్షి:**



ఆమనగల్లు మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో జాజాల పర్వతాలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు.మృతి చెందిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కదారి రాజు మృతుని కుటుంబానికి పరామర్శించి 10.000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కంబాలపల్లి రవి, భాచ్చనమోని జంగయ్య, సురుగిమల్ల శేఖర్,బొడ్డుపల్లి అంజయ్య,జాజాల శివ కుమార్,లవ,కుమార్,శంకర్ యాదయ్య,లు,పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పరామర్శ

**ధర్మారం, జనవరి, 18:మన సాక్షి,**



చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి శనివారం ధర్మారం మండలంలో మార్కెట్ చైర్మన్ లావుడ్య రూప్ల నాయక్, దేవి రాజమల్లయ్య కుటుంబాలను పరామర్శించారు. లావుడ్య రూప్ల నాయక్ తండ్రి రత్త నాయక్ ఈ నెల 13వ తేదిన చనిపోగా వివేక్ వెంకటస్వామి బంజేరుపల్లి లోని వారి ఇంటికి వెళ్లి రత్త నాయక్ చిత్ర పటం వద్ద నివాళి అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ధర్మారం మండల కేంద్రంలోని నమస్తే తెలంగాణ పత్రిక విలేఖరి దేవి రాజమల్లయ్య చిన్న కుమారుడు దేవి సిద్దార్థ్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందగా వారి ఇంటికి వెళ్లి సిద్దార్థ్ ను పరామర్శించి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారం బ్లాక్ 2 కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాడే సూర్యనారాయణ, పాలకుర్తి రాజేశం గౌడ్, దేవి జనార్ధన్, మాల సంగం జే ఏ సీ నాయకులు దేవి రాజలింగు,మార్కెట్ డైరెక్టర్లు కాంపెల్లి రాజేశం, గంధం మహిపాల్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సోగాల తిరుపతి, ఒరెం చిరంజీవి, ఎండీ హఫీజ్,దేవి అకిల్, పొన్నం కృష్ణ, పొన్నవేని స్వామి,ఎండీ అప్షు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భవిష్యత్తుకు బాటలు వేస్తుంది



**పీఏపల్లి,జనవరి 18,మన సాక్షి:**

సంక్రాంతి పండుగ సందర్భంగా అంగడిపేట ఎక్స్ రోడ్ గ్రామ పంచాయతీలో నిర్వహించినటువంటి ఉమ్మడి పీఏ పల్లి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ యాదవ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి క్రికెట్లో, పోటీల్లోమారమ్మ యూత్ అంగడిపేట తండా ఆధ్వర్యంలో ఫస్ట్ ప్లేస్ సాధించడం జరిగింది, రెండవ ప్లేసు యాదవ్ యూత్ విజేత నిలిచింది, తృతీయ బహుమతిని మేడారం గ్రామపంచాయతీ విజేతగా నిలిచింది, ప్రధమ బహుమతి దాత బొల్లు గోవిందు యాదవ్, ద్వితీయ బహుమతి దాత కర్నాటి పాపిరెడ్డి , తృతీయ బహుమతి దాత వంగాల ప్రతాపరెడ్డి నెహ్రూరమ్మ , క్రీడాకారులకు బహుమతి అందజేయడం జరిగింది కార్యక్రమంలో బొల్లు గోవింద్ యాదవ్, వీరమల్ల సతీష్ కుమార్, ప్రతాపరెడ్డి, రామావత్ దామోదర్ నాయక్ రామావత్ శీను నాయక్ షేక్ రహీం నీలం నాగేష్ బొల్లుకోటి సభావాత్ లోకేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకు పెద్దపీట వేస్తున్న రేవంత్ ప్రభుత్వం



**రంగారెడ్డి జిల్లా, ఆమనగల్లు జనవరి 18 మనసాక్షి:**

మైసిగండి గ్రామంలో నిర్వహించిన మైసిగండి ప్రీమియర్ లీగ్ ఎంపీఎల్ విజేతలకు శ్రీనివాస్ గౌడ్ మొదటి బహుమతిని అందించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు పెద్ద పీట వేస్తున్నారని దేశంలోనే తెలంగాణ అత్యుత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దాలని ప్రపంచంతో పోటీపడే విధంగా తెలంగాణ క్రీడాకారులకు చేయూత నిస్తున్నారని ఫోర్త్ సిటీలో అవుట్ డోర్ ఇండోర్ స్టేడియాలకు రూపకల్పన చేస్తుస్తున్నారని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.యువత కు క్రీడాలతో పాటు ఉద్యోగ ఉపాధి చదువులకు సహకారం అందిస్తామని యువత కు మోటివ్ క్లాస్ లూ నిర్వహిస్తా మని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. విజేతలకు మైసిగండి 11 స్టార్ టీమ్కు టీపీసీసీ శ్రీనివాస్ గౌడ్ మొదటి బహుమతి 30116 రూపాయల నగదు బహుమతి అందించగా రెండో బహుమతి మాజీ వార్డు సభ్యులు రాందాస్ నాయక్ అశ్రీద్ చౌహాన్ కు 16116 రూపాయల నగదు బహుమతి లను అందించారు.ఈ కార్యక్రమంలో హీరాసింగ్ నాయక్,మాజీ సర్పంచ్ శేఖర్ గౌడ్,రెడ్డి నాయక్,తులసిరామ్ నాయక్,రాజేష్,బిక్కు,అమర్ సింగ్,లు పాల్గొన్నారు.

## టిడిపి వ్యవస్థాపకుడు ఎన్టిఆర్ వర్ధంతి వేడుకలు

**రామసముద్రం,జనవరి 18,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని మాలేనత్తం గ్రామ పంచాయతీ టిడిపి యువ నాయుకులు రూపేష్ రెడ్డి తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్య మంత్రి తారక రామారావు 29 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.చిత్ర పటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులు అర్పించారు. అల్పాహారం ఏర్పాటు చేశారు. చెంబకూరు గ్రామ పంచాయతీలో టిడిపి నాయుకులు తిప్పన్న, రాంమోహన్ టిడిపి నాయుకులు ఆధ్వర్యంలో ఘనంగా ఎన్ టి ఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల టిడిపి నాయుకులు రూపేష్ రెడ్డి, రాంమోహన్ మాట్లాడుతూ సంక్షేమ పాలనకు యుగపురుషుడు నాంది ఎన్టీఆర్ అడుగుజాడ టిడిపి సంక్షేమ పథకాల ఆద్యుడు ఎన్టీఆర్ తెలుగు సినిమా రంగాన్ని,దేశ రాజకీయ రంగాన్ని మలుపు తిప్పి నూతన చరిత్రకు నాంది పలికిన మహోన్నత వ్యక్తిత్వం ఎన్టీఆర్ సొంతం.జీవితంలో ఆయన అధిరోహించిన ప్రతి మెట్టు తన స్వయంకృషితో సాధ్యమైనదే. పలువురు టిడిపి నాయుకులు నివాళులు అర్పించిన వారు రూపేష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కృష్ణంరాజు, గుండ్లపల్లె శివారెడ్డి, తిప్పన్న,కాంట్రాక్టర్ టిడిపి నాయకులు రెడ్డెప్ప రెడ్డి, కోవాకృష్ణమూర్తి, బాబు, మూగవాడి రెడ్డెప్పరెడ్డి,టేకుపల్లె రమణ, ఆర్ వెంకటేష్ కిషోర్, హేమంత్ రాజు, మునిరెడ్డి,ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, జనవరి 18, మన సాక్షి:**

మిర్యాలగూడ పట్టణంలోని నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ అంటే తెలుగు వారి ఆత్మ గౌరవం అనే విధంగా వారి జీవితం ఎంతో మందికి ఆదర్శనీయమన్నారు.నటనలో, ప్రజా సేవలో వారు ఎప్పుడూ అగ్ర స్థానంలో ఉండే వ్యక్తి వారు అలాంటి మహనీయుడిని వర్ధంతి సందర్భంగా స్మరించుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# చట్టపరమైన సేవల పై న్యాయ విజ్ఞాన సదస్సు

**నారాయణపేట టౌన్, జనవరి 18 మనసాక్షి :-**



నారాయణపేట జిల్లా న్యాయ సేవా సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని శ్రీ వేద సరస్వతి జూనియర్ కళాశాల లోసీనియర్ సివిల్ జడ్జి మరియు లీగల్ సర్వీస్ సంస్థ సెక్రెటరీ వింధ్య నాయక్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో న్యాయమూర్తి వింధ్య నాయక్ మాట్లాడుతూ జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ యొక్క 10 పథకాలు గురించి విద్యార్థులకు తెలిపారు. లీగల్ సర్వీసెస్ అథారిటీల ద్వారా విపత్తు బాధితులకు న్యాయ సేవల కోసం పథకం ఉందని, ట్రాఫికింగ్ మరియు కమర్షియల్ లైంగిక దోపిడీ బాధితుల కొరకు, అసంఘటిత రంగంలోని కార్మికులకు న్యాయ సేవలు, పిల్లలకు పిల్లల స్నేహపూర్వక న్యాయ సేవలు మరియు వారి రక్షణ, మానసిక మరియు వికలాంగులకు చట్టపరమైన సేవలు, పేదరిక నిర్మూలన పథకాల ప్రభావవంతమైన అమలు, గిరిజన హక్కుల పరిరక్షణ మరియు అమలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు మాదక ద్రవ్యాల నిర్మూలన బాధితులకు చట్టపరమైన సేవలు, సీనియర్ సిటిజన్‌లకు చట్టపరమైన సేవలు, యాసిడ్ దాడుల బాధితులకు న్యాయ సేవలు, వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డీగే హోమ్, ప్రభుత్వం నుండి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై అవగాహన కల్పించారు. ఆపద సమయంలో ఉచిత న్యాయ సలహా కొరకు15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తదనంతరం న్యాయమూర్తి వింధ్య నాయక్ పట్టణంలోని బరం బావి దగ్గర ఉన్న చిల్డ్రన్స్ హోమ్ మరియు ఓల్డాజ్ హోమ్ లను కస్మికంగా తనిఖీ చేశారు. చిన్నపిల్లలు వృద్ధుల హాజరు పట్టికను పరిశీలించారు. సీసీటీవీ పోటేగినిలను, మూవ్మెంట్ రిజిస్టట్, ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్ తీసుకుంటున్నారా లేదా అని అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సరుకులు, రైస్ క్వాంటిటీ, డైలీ డైరీ, సంబంధిత అధికారి చేత పర్మిషన్ తీసుకోని రిజిస్టటర్స్ లో నమోదు చేయాలన్నారు. ఆహార దిన పట్టికను గవర్నమెంట్ వాళ్ళు ఇచ్చిన మెనూ ప్రకారం పెట్టాలని ఆదేశింశారు. ప్రతి రోజు కూరగాయలు ఫ్రెష్ గా కొనుగోలు చేయమని సిబ్బందికి ఆదేశించారు. ఎప్పటికప్పుడు టాబ్లెట్స్, సిరాఫ్ లు ఎక్సపైరీ డేట్ చూసుకోవాలని, రూమ్స్, బాత్రూమ్, వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులు తయారుచేసిన పేపర్ క్రాఫ్ట్, డ్రాయింగ్, మరియు పెయింటింగ్, డాన్స్ చూసి చిల్డ్రన్స్ ని అభినందించారు. తదుపరి చిల్డ్రన్స్ మరియు వృద్ధులకు న్యాయమూర్తి హల్వాహారం అల్పాహారం అందజేశారు. చిల్డ్రన్స్ హోమ్ లో ఉన్న ప్రతి విద్యార్థినీ మన సొంత పిల్లలు మాదిరి చూసుకోవాలని సిబ్బందినీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ నాగేశ్వరి, సీనియర్ అడ్వకేట్ నందు నామాజీ, ఎస్వీఎస్. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శేషమ్మ మరియు పార లీగల్ వాలంటీర్ లు హాజమ్మ,నర్సిములు, బాలరాజ్, ఆశప్ప పాల్గొన్నారు.

## పదోన్నతి ఉత్సాహంతో బాధ్యత పెంచుతుంది: జిల్లా ఎస్పీ. యోగేష్ గౌతమ్

**నారాయణపేట టౌన్, జనవరి 18 మనసాక్షి :-**



జిల్లా పోలీస్ హెడ్ క్వాటర్స్ లో కమ్యూనికేషన్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న గోపాల్ ఏ ఆర్ ఎస్. ఐ. గా ప్రమోషన్ పొందారు. మరియు మహబూబ్నగర్ జిల్లాలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ ఈ ఆర్ ఎస్ ఐ లుగా పదోన్నతి పొంది జిల్లాకు వచ్చిన ఎండి. ఇసాక్, సురేష్ లు ఏ ఆర్ ఎస్ ఐ లు శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ వారికి వన్ స్టార్ ర్యాంక్ ను తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుంది అని విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మరింత ఉత్సాహంగా పనిచేస్తూ ప్రజలకు మంచి సేవలు అందించాలని తెలిపారు.

## సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: టేక్మాల్ ఎస్సై రాజేష్



**టేక్మాల్ జనవరి 18 మన సాక్షి**

టేక్మాల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రజలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా తాగు జాగ్రతలు తీసుకోవాలని టేక్మాల్ ఎస్సై రాజేష్ అన్నారు. శనివారం రోజున రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎవరైనా మీ సేల్ ఫోన్ నెంబర్ కు ఆధార్ తో పాటు బ్యాంకు ఖాతాలు, భూముల వివరాలు, ఉద్యోగ సమాచారం వంటివి అనుసంధానం చేస్తూ లావాదేవీలు చేస్తున్నట్లయితే జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రజలక సూచించారు. వీటి వల్లే సైబర్ నేరగాళ్ల పని చాలా సులువవుతోందని, ఫోన్ నెంబర్ ను సేకరించి దానికి ఉన్న యూపీఐ ఐడిని తెలుసుకోవడానికి అనేక రకాల లింకులను, సృష్టిస్తున్నారన్నారు. దీనివల్ల అమాయకంగా ప్రజలు లింకును నొక్కితే ఖాతాలోని డబ్బులు, కజేస్తుంటారని ఆయన తెలిపారు. మోసగాళ్లు తయారు చేసిన ప్రోగ్రామింగ్ యాప్ నుంచి మి బ్యాంక్ ఖాతా నిలిచిపోయిందని, గూగుల్ పే, ఫోన్ పే ఇకపై వాడలేరని, లేదంటే పర్సనల్ లోన్ మీ నెంబర్ కు అప్రూవల్ అయిందని, కంపెనీ డీలర్షిప్ కల్పిస్తామని, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఇలా పలు సందర్భాల లో యాప్ లను పరిశీలిస్తున్న వారిని ఎంచుకుంటూ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. సెల్ ఫోన్లకు వచ్చిన మెసేజులు, నకిలీనో, ఒరిజినల్ లో తెలియక ప్రజలు సదరు మెసేజ్ లింకును నొక్కగానే వారి ఖాతాలోంచి డబ్బులను కజేస్తున్నరని, దీనిపట్ల ప్రజల్లో అవగాహన రావాలని, ఇలాంటి నేరాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సైరాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సంగయ్య, పోలీస్ సిబ్బంది ప్రజలు ఉన్నారు.

## బ్యాంకింగ్ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

**నారాయణపేట టౌన్, జనవరి 18 మనసాక్షి :-**

తెలంగాణ మైనారిటీస్ సంక్షేమ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో గ్రూప్స్-1,2,3,4, ఆర్ఆర్‌బి, స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సి) మరియు బ్యాంకింగ్ తదితర ఉద్యోగాల బర్తీ పోటీ పరీక్షలకు ఉచితంగా నాలుగు నెలల పాటు శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎంఏ. రషీద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి గల మైనారిటీ నిరుద్యోగ యువత సంబంధిత ధృవపత్రాలను జత చేసిన దరఖాస్తులను ఈనెల 15 సాయంత్రం 5 గంటల లోగా జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయము కలెక్టరేట్ కాంప్లెక్స్ నందు సమర్పించగలరని కోరారు.

## ముఖ్యమంత్రితో కోటకొండ మండలాన్ని ప్రకటింప చేస్తా

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి



**నారాయణపేట టౌన్, జనవరి 18 మనసాక్షి :-**

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోసిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన ధర్నా శిబిరానికి శనివారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి శివకుమార్ రెడ్డి ధర్నా శిబిరంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూకోటకొండ మండల ఏర్పాటు కోరిక న్యాయమైనదే అన్నారు. మండలానికి సరిపడా అన్ని అర్హతలు ఉన్నాయని ,నేను స్వయంగా మండల ఉద్యమంలో పాల్గొన్నానని,మండలాన్ని ప్రకటించాల్సిన బాధ్యత తన పై ఉందన్నారు. వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి జిల్లాకు వస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కోటకొండ మండలాన్ని ప్రకటింప చేస్తామని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి బి.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు బొద్దిగేల శ్రీనివాస్ ధర్నా శిబిరానికి వచ్చి మద్దతు ప్రకటించారు. మండల ఉద్యమంలో ఎలాంటి పోరాటాల కైనా మేము పార్టీకి కోటకొండ మండల ఉద్యమానికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బి.రాము, డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, వైస్ చైర్మన్ కోనంగేరి హనుమంతు, రాజేష్, వెంకటేష్ గౌడ్, సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ జిల్లా నాయకులు బి.యాదగిరి , విజయలక్ష్మి ,ధన్వాడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరి, ప్రతాప్, ఎస్.సాయికుమార్ ,బాలకృష్ణ ,శివాజీ , రమేష్ ,పార్వతి, ప్రభంజన్ రావు , బొల్లు రాము, కోటకొండ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కమ్మసేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**కుత్బుల్లాపూర్ జనవరి 18లి మన సాక్షి**

స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదురుపల్లి చౌరస్తాలో కమ్మసేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొలను హన్మంత్ రెడ్డి, కొలను శ్రీనివాస్ రెడ్డి కమ్మసేవా సంఘం సభ్యులు బొడ్డు రవిశంకర్ రావు , మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, ఎస్. వీరబాబు, సురేష్,వేణు , అమోగ నరేంద్ర, సురేంద్ర, శివరామ్ ప్రసాద్, సురేష్ బాబు, సాయి తులసి, ఝాన్సీ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను సన్మానించిన ద్యాప నిఖిల్ రెడ్డి

**ఊర్కొండ, జనవరి 18 మన సాక్షి**



జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను సన్మానించిన ద్యాప నిఖిల్ రెడ్డి. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో క్షేత్రస్థాయి మండల పర్యటనలో భాగంగా మండలానికి విచ్చేసిన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్ ని మండల కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు తదితరులు ఉన్నారు.

## యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలి



**రంగారెడ్డి జిల్లా,ఆమనగల్లు జనవరి 18 మనసాక్షి:**

ఆమనగల్లు మండల పరిధిలోని ఆకుతోట పల్లి గ్రామంలో ఆకుతోట పల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆకుతోట పల్లి ప్రీమియర్ లీగ్ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా సామాజికవేత్త న్యాలపట్ల నరేందర్ రెడ్డి హాజరై ముందుగా న్యాలపట్ల నరేందర్ క్రికెట్ జెర్సీని క్రీడా కారులకు అందజేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గెలిచిన విజేతలకు మొదటి బహుమతి 20,000 ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాల్ టీంకు అందించి రెండవ బహుమతి 10,000 ట్రోఫీలను నరేందర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా న్యాలపట్ల మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జరిగే క్రికెట్ టోర్నమెంట్ను క్రీడా కారులు వినియోగించు కొని రాష్ట్ర స్థాయిలో దేశస్థాయిలో రాణించాలని పిలుపు నిచ్చారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని ఆకుతోట పల్లి గ్రామం నుండి ఉత్తమమైన క్రీడా కారులు తయారవ్వాలని క్రీడా కారులకు ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అందేకర్ రాజశేఖర్,బొల్లు నరేందర్, సుధాకర్ రెడ్డి,రాంచందయ్య, మల్లేష్,సాజిద్,మహేష్,రమేష్,ఖాజాం,వెంకటేష్,బన్నీ,శివ,సమీర్,సాయి,బాలు,లు పాల్గొన్నారు.

## కేటీఆర్ కొంగ జపాలను రైతులు నమ్మరు

### రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీంభరత్

**శంకర్‌పల్లి: జనవరి 18: (మన సాక్షి)**



పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు కనీసం రైతు పేరు ఉచ్చరించడం నామోషీగా భావించిన హైటెక్ కేటీఆర్, ఇప్పుడు రైతుల కోసం దీక్షలు చెయ్యడం సిగ్గు చేటని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీజ్యోతి భీమ్ భరత్ శనివారం విలేకరులతో మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన రైతు ఆత్మహత్యల పై ప్రజలకు బేషరతుగా కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. రైతుబంధు పేరుతో బలిసిన భూస్వాములకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రజాధనం దోచి పెట్టినప్పుడు నోరు మెదపని కేటీఆర్, తన అవినీతి బట్ట బయలు కావడంతో ప్రజల దృష్టి మళ్లించడానికి తనకు ఏ మాత్రం అవగాహన లేని, రైతు సమస్యల పై ధర్నాలు, రాస్తా రోకోలు చేయడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తన బినామీలైన రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం పెద రైతులను భయభ్రాంతులను చేసి, చేవెళ్లతో సహా తెలంగాణ రాష్ట్రం అంతటా సాగు భూములు దోచుకున్న కేటీఆర్ లాంటి రైతు ద్రోహులు, అందుకు సహకరించి, ఆ దోపిడీలో భాగ స్వాములుగా మారిన నాయకులంతా చేవెళ్ల గడ్డ శాబాద్ లో దొంగ దీక్షలు చేస్తున్న భూ దోపిడీ దారులైన నాయకులు ముందుగా వారు పేద రైతులను బెదిరించి దోచుకున్న భూములను స్వచ్ఛందంగా పేదలకి తిరిగి ఇచ్చి వారికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేకపోతే రైతులు తిరగబడతారని హితవు పలికారు.

## భీంగల్ డిపో కథ కంచికేనా

### భీంగల్ బస్ డిపోను తిరిగి తెరిపించాలని జిల్లా వాసులు డిమాండ్ చేస్తున్నారు

**నిజామాబాద్ జిల్లా : భీంగల్ జనవరి 18: మన సాక్షి**



నిజామాబాద్ జిల్లా భీంగల్ ఆర్టీసీ బస్ డిపో పునరుద్ధరణపై నీలినీడలు కమ్ముకున్నాయి. డిపో రీఓపెన్ సమస్యపై రాజకీయ పార్టీలు ఎన్నికల్లో రచ్చ చేస్తున్నా తరువాత ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రవాణ సౌకర్యాలను మెరుగుపరిచేందుకు 1994లో భీంగల్ లో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కర్ రెడ్డి బస్ డిపోను ప్రారంభించారు. ఆరు బస్సులతో ప్రారంభించి భీంగల్ పరిధిలోని 150 గ్రామాలకు బస్సు రవాణా మెరుగుపడింది. 2006 వరకు బస్ డిపో బాగా నడిచింది.. కానీ డిపో నష్టాల్లో నడుస్తుందని 2006 ఏప్రిల్ 4న మూసివేశారు. దీంతో భీంగల్, సిరికొండ, ధర్పల్లి, వేల్పూర్, కమ్మరపల్లి, మోర్తాడ్ మండలాలతో పాటు రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, నిర్మల్, కామారెడ్డి జిల్లాలోని గ్రామాలకు ఆర్టీసీ రవాణా సౌకర్యాలు నిలిచిపోయాయి. దీంతో ఇక్కడి వారు ఏ పని ఉన్నా ఆర్మూర్, మోర్తాడ్ గ్రామాలకు ప్రైవేటు వాహనాల్లో వెళ్లాల్సి ఉంటుంది. బస్ కంటే డబుల్ రేటు చార్జీలు చెల్లించాల్సిరావడంతో గ్రామీణులు ఇబ్బందులు పడుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు మంత్రిగా ఉన్న ప్రశాంత్ రెడ్డి,ఆర్టీసీ చైర్మన్ గా ఉన్న బాజిరెడ్డి గోవర్ధన్ తో కలిసి 22 బస్సులతో తిరిగి ప్రారంభించారు. పునః ప్రారంభం అయ్యాక 4 రోజులు మాత్రమే బస్సులు తిరిగాయి. ఎన్నిక షెడ్యూల్ ముందే మళ్ళీ డిపో మూతపడింది.

ఇప్పుడు ఉన్న సీఎం రేవంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లా భీంగల్ బస్ డిపోను తిరిగి తెరిపించాలని గ్రామ, మండల, జిల్లా వసూలు డిమాండ్ చేస్తున్నారు..

# చెరువు స్థలాలను పరిశీలించిన హైడ్రా కమీషనర్ రంగనాథ్

కుత్బుల్లాపూర్ జనవరి 18 (మన సాక్షి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట పైన వెంకటేశ్వర ఆలయం దగ్గర జరిగితున్న కబ్జాల విషయం పై పరిశీలనకు విచ్చేసిన హైడ్రా కమీషనర్ రంగనాథ్ ను జగద్గిరిగుట్ట స్థానిక అన్ని పార్టీల నాయకులతో కలిసి పరికి చెరువును కూడా పరిశీలించాలని కొరగా వారు పరికి చెరువును ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు హైడ్రా,రెవిన్యూ అధికారులతో కలిసి స్థలాన్ని సర్వే చేయిస్తామని చెరువును కబ్జా చేస్తున్న వాళ్ళను వదిలిపెట్టే ప్రసక్తే లేదని కచ్చితంగా జైలుకు పంపిస్తామన హద్దులు ఏర్పాటు చేస్తామని అన్నారు. అదే విదంగా వచ్చే బుధవారం నాడు పరికి చెరువు అంశం పైన సమావేశం కూడా నిర్వహిస్తామని దానికి అందరూ సహకరించాలని పరికి చెరువు పరిరక్షణ కొరకు ఒక గ్రూప్ తయారు చేసి ఎప్పటికప్పుడు చెరువు పూడ్చివేత పై సమాచారం ఇవ్వాలని వారు కోరారు.పరికి చెరువును బాలకృష్ణ అనే వ్యక్తి కబ్జా చేస్తున్నాడని స్థానికులు తెలపగా బాలకృష్ణ కబ్జాచేస్తే కచ్చితంగా అరెస్టు చేస్తామని హెచ్చరించారు.అదేవిదంగా జగద్గిరిగుట్ట వెంకటేశ్వర దేవాలయం స్థలంలో అక్రమంగా నిర్మాణాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని వివిధ కుల సంఘాల పేరుతో కొందరు డబ్బులు వసూలు చెయ్యడం స్థలాలను అమ్ముకోవడం లాంటి సంఘటనలు జరుగుతున్నాయని తమ దృష్టికి వచ్చిందని వాటిపైన కూడా సమగ్ర సమాచారాన్ని సేకరించి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని బాద్యులను అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ , సిపిఐ నాయకులు యాదగిరి,వంశీ,కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, సాయి పంతుల, ఆంజనేయులు,చారి, మహెష్, అరుణ్, బీజేపీ నాయకులు శేఖర్ యాదవ్, రాజు యాదవ్, సురేష్ రెడ్డి, స్థానిక బస్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీ నివాసుడికి ప్రత్యేక అలంకరణ

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 18 మనసాక్షి

ప్రత్యేక అలంకరణలో పరంధాముడి దర్శనం. ఆనంద్ బాగ్ చౌరస్తాలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యం లోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర ఆలయంలో కొలువుదీరిన కలియుగ దైవం శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు. అలంకార ప్రియుడు కలియుగ శ్రీనివాసుడికి, ధనుర్మాసం నెలరోజుల పాటు రోజుకో విధమైన అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం అనుగ్రహించిన పరంధాముడు. ధనుర్మాసం అనంతరం శనివారం సందర్భంగా అద్భుత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని పూజా కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకట రమణ చార్యులు, కొండపాక వేణు గోపాల చార్యులు, ఆలయ క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీవారి సేవ బృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# త్రిబుల్ ఆర్ వస్తువులను సేకరిస్తున్న శానిటేషన్ సిబ్బంది



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 18 మనసాక్షి

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో ఈస్ట్ ఆనంద్ బాగ్, మల్కాజిగిరి కాలనీలో శనివారం ప్రత్యేక వాహనంలో శానిటేషన్ సిబ్బంది త్రిబుల్ ఆర్ వస్తువుల సేకరణ చేశారు. ఇందులో భాగంగా కాలనీ అసోసియేషన్ వారి సహకారంతో ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి శానిటేషన్ విభాగం సానిటరీ సూపర్ వైజర్ నాగరాజు, శ్రీనివాస్, గిరి, వసంత, ఎస్ ఎఫ్ ఏ శానిటేషన్ సిబ్బంది వీధి వీధి తిరిగి ప్రచారాన్ని చేస్తూ కాలనీలలో ఇండ్ల యజమానులు ఇచ్చిన వివిధ రకాల త్రిబుల్ ఆర్ కు సంబంధించిన మెటీరియల్ అనగా పాత పుస్తకాలు, ప్లాస్టిక్ బాటిల్స్, పాత సైకిళ్లు, కూలర్, స్వెటర్స్, రకరకాల వస్తువులను సేకరించి ఈస్ట్ ఆనంద్ బాగ్, మల్కాజిగిరి లో ఏర్పాటు చేసిన త్రిబుల్ ఆర్ సెంటర్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ ఆనంద్ బాగ్, మల్కాజిగిరి అసోసియేషన్ సభ్యులు, కాలనీల వాసులు పాల్గొన్నారు.

# చెత్త డబ్బాలను పంపిణీ చేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ పెంటయ్య



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 18 మనసాక్షి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం హైమద్ గూడ ఫేస్ వన్ లో స్వచ్ఛందంగా 24 బ్లాక్ లకు చెత్త డబ్బాలు పంపిణీ చేసిన 23 వ బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారం పెంటయ్య. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం ఎలాగైతే శుభ్రంగా ఉంటామో అలాగే మన చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా, పరిశుభ్రంగా ఉండాలని, పరిసరాలు ఎప్పుడైతే శుభ్రంగా ఉంటాయో అప్పుడు ఎలాంటి వ్యాధులు రాకుండా, మనం అనారోగ్య బారిన పడకుండా ఉంటామని నా వంతు కృషిగా నాకు వచ్చిన ఆలోచనను పదిమందితో పంచుకోవాలని ప్రతి బ్లాకు పరిశుభ్రంగా ఉండాలని చెప్తా డబ్బాలను పంపిణీ చేశానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రభు, ఫేస్ వన్ కమిటీ సభ్యులు, ఫేస్ వన్ జనరల్ సెక్రెటరీ డైమండ్ షేక్ భాయ్, ఫేస్ వన్ జాయింట్ సెక్రెటరీ రవి, నైన్ బ్లాక్ పాషా బాయ్ సెక్రటరీ పేస్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల ఏగొండ చారి, బ్లాక్ సభ్యులు, ఫేస్ వన్ బ్లాక్ ల ప్రజలు పాల్గొన్నారు.


# అంగన్వాడి సెంటర్ లను అకస్మికంగా తనిఖీ చేసిన సీడీపీఓ పద్మలత



టేక్మాల్ జనవరి18 మన సాక్షి:-

టేక్మాల్ మండలం పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో అంగన్ వాడి మొదటి రెండవ సెంటర్ లను అల్లదురు ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మలత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు సంబంధించిన రిజిస్టర్ నమోదు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. 0-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలు ఎంతమంది ఉన్నారు. కిశోర బాల బాలికలు రోజు వస్తున్నారా లేదా అని వారి అటెండెన్స్ వివరాలను సీడీపీవో చెక్ చేశారు. ప్రతిరోజు ఆన్లైన్ ఆఫ్లైన్ చేస్తున్నారా లేదా అని అడిగి. తెలుసుకున్నారు. రోజు వారికి ఇచ్చే ఆహార మెనూను, వయస్సుకు తగ్గట్టుగా పొడవు, బరువు ఉన్నారా, వారికి దేనికి సంబంధించిన ప్రోటీన్స్ ఆహారం ఇస్తున్నార, బరువు తక్కువగా ఉన్న వారికి బాలామృతం ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అంగన్ వాడి సెంటర్లో గర్భిణీలు, బాలింతలు ఎంతమంది ఉన్నారు, వారికి సంబంధించిన వివరాలను, వారికి పంపిణీ చేసే ప్రోటీన్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ ఇన్చార్జులు శ్రీశైలమ్మ, పుష్పలత, నాగమణి, భాగ్యలక్ష్మీ ,కృష్ణవేణి, అంగన్వాడి టీచర్స్ సంగమణి కవిత, లలిత తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



నిజామాబాద్ జిల్లా : భీంగల్ జనవరి 18: మన సాక్షి

భీంగల్ పట్టణంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఎస్ఐ మహేశ్ తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాల ప్రకారం..రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా రోడ్ పై వెళ్తున్న ఇసుక ట్రాక్టర్ ను ఆపి పరిశీలించగా సంబంధించిన పత్రాలు లేకపోవడంతో %ఽ% అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్ ఐ మహేష్ తెలిపారు. ట్రాకర్ సీజ్ చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ ఐ పేర్కొన్నారు.

# నూతన వైద్య ఆరోగ్య అధికారికి ఘనంగా సన్మానం



నిజామాబాద్ జిల్లా : భీంగల్ జనవరి 18: మన సాక్షి

భీంగల్ మండలం ముచ్కూర్ గ్రామ ప్రభుత్వ దవాఖాన కి నూతనంగా నియామకమైన వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మౌనిక గారిని గ్రామ యువత ఘనంగా సన్మానించడం జరిగింది.

మేజర్ గ్రామమైన ముచ్కూర్ మరియు చుట్టూ పక్కల గ్రామాల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు చేయాలని తెలిపారు ఎంతో కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం సాధించినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత సమాజంలో ఎంతో పోటీ తత్వమున్న ఒక మహిళగా అన్నిటిని తట్టుకొని ఎంతో కష్టాలను అనుభవించి ఉన్నత విద్యను అభ్యసించి పోటీ పరీక్షల ద్వారా ప్రభుత్వ కొలువు సాధించినందుకు శుభాకాంక్షలు తెలిపారు.. అదే పట్టుదలతో గ్రామ ప్రజల ఆరోగ్యం కాపాడే విషయంలో కూడా విజయం సాధించాలని పట్టుదల అంకిత భావంతో పనిచేసి గ్రామానికి ఆదర్శంగా నిలవాలని మరియు గ్రామ మహిళలకు కూడా పోటీ పరీక్షలలో మరియు ఆరోగ్యం విషయంలో అవగాహన కల్పించాలని తెలిపారు గ్రామ మహిళల అభివృద్ధి కోసం తమ ఆలోచనలతో కృషి చేయాలని గ్రామ అభివృద్ధిలో కీలకపాత్రులు కావాలని తెలిపారు.. పట్టుదల ఉన్న అంకితభావంతో పనిచేసే మహిళ ఉద్యోగిని గ్రామానికి నియమించిన ఉన్నత అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

# వీఓఏ ల మండల కమిటీ ఎన్నిక



తిరుమలగిరి (సాగర్) జనవరి 18, మన సాక్షి:

మండలం వీఓఏ (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) మండల కమిటీ ఎన్నికను శనివారం మండల కేంద్రంలోని మార్కెట్ సబ్ యార్డులో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వివోఏ మండల అధ్యక్షురాలుగా ఉయ్యాల అజిత కొంపెల్లి వివో2, ఉపాధ్యక్షులుగా ఆంగోత్ రూప్లా నాయక్ మేఘ్య తండా వివో 1, ప్రధాన కార్యదర్శిగా జటావత్ నాగేశ్వరరావు జానారెడ్డి కాలనీ వివో, సహాయ కార్యదర్శిగా వంగూరి జ్యోతి బోయగూడెం వివో, కోశాధికారిగా రమావత్ కరుణ ఎర్ర చెరువుతండా వివో లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు అజిత మాట్లాడుతూ వివోఏల సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. నా యొక్క ఎన్నికకు సహకరించిన వివోఏ లు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వివోఏలు ఆంగోత్ మీక్యా నాయక్, లాలు నాయక్, బాలకృష్ణ, రమేష్ నాయక్, లింగాల యాదగిరి, సైదా నాయక్, కృష్ణ నాయక్, కోటమ్మ, కవిత, ధనమ్మ, ఈశ్వరమ్మ, మౌనిక, రవి నాయక్, రామానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజోపయోగ ప్రాజెక్టులకు సత్వర అటవీ అనుమతులు

**హైదరాబాద్:** ప్రజలకు అధికంగా ఉపయోగపడే ప్రాజెక్టులకు అటవీ భూముల బదలాయింపు అనుమతుల్ని కేంద్ర ప్రభుత్వం తరఫున వెంటనే మంజూరు చేస్తామని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ జితేంద్రకుమార్ తెలిపారు. వివిధ ప్రాజెక్టులకు అటవీ అనుమతులు పెండింగులో ఉన్న అంశాన్ని ఇటీవల దిల్లీలో కేంద్ర మంత్రి భూపేంద్రయాదవ్ దృష్టికి సీఎం రేవంత్‌రెడ్డి తీసుకెళ్లిన తెలిసిందే. సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చిన కేంద్ర మంత్రి.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్‌ను హైదరాబాద్ వెళ్లాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో శనివారం హైదరాబాద్‌లోని అరణ్యభవన్‌లో పీసీసీఎఫ్(హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్.ఎం.డోబ్రియాల్ అధ్యక్షతన అత్యున్నత సమావేశం జరిగింది.

పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల వివరాలు, కారణాల గురించి ఆర్ అండ్ బీ, జాతీయ రహదారుల విభాగం, అటవీశాఖ అధికారులను జితేంద్రకుమార్ అడిగి తెలుసుకున్నారు. అటవీశాఖ అనుమతుల కోసం 161 ప్రాజెక్టులు.. జాతీయ వన్యప్రాణి బోర్డు అనుమతుల కోసం మరో 38 ప్రాజెక్టులు పెండింగులో ఉన్నాయని డోబ్రియాల్ వివరించారు.

వీటిలో జాతీయ రహదారులకు సంబంధించి 12 ప్రాజెక్టులు అత్యంత ప్రాధాన్యమైనవని తెలిపారు. అంతకుముందు దక్షిణాది రాష్ట్రాల అటవీ అధికారులతో 'ఏక్ పేడ్ మాకే నామ్ (తల్లి పేరుతో చెట్టు), నగర వన్ పథకాలపై చర్చించారు. సమావేశంలో అడిషనల్ డైరెక్టర్ జనరల్ అంజన్‌కుమార్ మహంతి, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (చెన్నై రీజనల్ ఆఫీస్) జార్జ్ జెన్సల్, కేరళ పీసీసీఎఫ్ గంగాసింగ్, ఇన్‌స్పెక్టర్ జనరల్ త్రినాథ్‌కుమార్, పీసీసీఎఫ్ (వైల్డ్‌లైఫ్) ఈలుసింగ్ మేరు, పీసీసీఎఫ్(కంపా) సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ భరోసాకు అర్హులనే ఎంపిక చేయాలి

హైదరాబాద్: ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకానికి అర్హులనే లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని, సాంకేతిక కారణాలతో పేదలకు నష్టం కలగకుండా చూడాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో అధికారులు సామాజిక స్పృహతో వ్యవహరించాలని, సాంకేతిక కారణాలతో పేదలకు నష్టం కలగకుండా చూడాలన్నారు. మిషన్ భగీరథ కార్యాలయంలో శనివారం ఆమె ఆత్మీయ భరోసా పథకంపై జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.."ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను విఫలం చేసే కుట్రకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయి. ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా సామరస్య పూర్వక వాతావరణంలో గ్రామసభలు జరిపించాలి. ఉపాధి హామీ కూలీల ఆధార్ నంబర్లను సరిగా నమోదు చేయలేదు. డేటా నమోదులో జరిగిన పొరపాట్లను సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలి నల్గొండలో 99 మంది పంచాయతీ కార్యదర్శులు అనుమతులు లేకుండా విధులకు నెలల తరబడి గైర్హాజరయ్యారు అందుకే వారి సర్వీస్ బ్రేక్ చేయాల్సి వచ్చింది. ఏ స్థాయి అధికారులైనా అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరైతే చర్యలు తప్పవు" అని తెలిపారు.




**పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లిస్తున్నాం**

92 వేల మంది పంచాయతీ స్థాయి సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే సకాలంలో జీతాలు ఇస్తున్నామని మంత్రి సీతక్క శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. మాజీ మంత్రి హరీశ్‌రావు అవాస్తవాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలన్నారు.

**21 మంది పంచాయతీ కార్యదర్శుల బదిలీ**

వైద్యపరమైన, ఇతర కారణాలతో రాష్ట్రంలోని 21 మంది పంచాయతీ కార్యదర్శులను బదిలీచేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం (టీపీఎస్ఏ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌లు ఈ సందర్భంగా మంత్రి సీతక్కను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



# సైఫ్‌పై దాడి ఘటనకు ముందు..



బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్ మీద దాడి జరిగిన విషయం తెలిసిందే. దాడి ఘటనకు ముందు సైఫ్ అలీఖాన్ భార్య, బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ తన ఫ్రెండ్స్‌తో పార్టీ చేసుకున్నట్లు తెలిసింది. బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్ మీద దాడి జరిగిన విషయం తెలిసిందే. అతడిపై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. ఈ దాడిలో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో సైఫ్‌కు వైద్యులు శస్త్రచికిత్స చేశారు. మరోవైపు నిందితుడి కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. కాగా, దాడి ఘటనకు ముందు సైఫ్ అలీఖాన్ భార్య, బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ తన ఫ్రెండ్స్‌తో పార్టీ చేసుకున్నట్లు తెలిసింది. తన సోదరి కరిష్మా కపూర్, స్టార్ నటి సోనమ్ కపూర్, రియా కపూర్‌లతో కలిసి డిన్నర్ డేట్‌ను ఎంజాయ్ చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోను కరీనా కపూర్ తన ఇన్‌స్టా స్టోరీస్‌లో షేర్ చేసింది. ఈ ఫొటోకు 'గర్ల్స్ నైట్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్‌గా మారింది.

'సైఫ్ అలీఖాన్‌కు శస్త్రచికిత్స పూర్తైంది. ప్రమాదం నుంచి బయటపడ్డారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో కోలుకుంటున్నారు. కుటుంబ సభ్యులంతా క్షేమంగా ఉన్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు' అని నటుడి టీమ్ ప్రకటించింది. అదేవిధంగా లీలావతి ఆసుపత్రిలోని డాక్టర్ నీరజ్ ఉత్తమని, డాక్టర్ నితిన్ డాంగే, డాక్టర్ లీనా జైన్, ఇతర బృందానికి కృతజ్ఞతలు తెలియజేసింది.

సైఫ్ అలీఖాన్‌పై దాడి..

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ మీద దాడి జరిగిన విషయం తెలిసిందే. అతడిపై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన లీలావతి దవాఖానకు తరలించారు. సైఫ్ అలీఖాన్‌కు రెండు చోట్ల లోతుగా గాయలయ్యాయి. వెన్నెముక పక్కన కూడా కత్తి పోట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో దుండగుడు దొంగతనానికి యత్నించాడని,నే సైఫ్‌పై దాడి జరిగినట్లు వెల్లడించారు. 3.30 గంటలకు ఆయనను దవాఖానకు తరలించారని చెప్పారు.

# తెలుగు టైటిల్ ఇదే.!



తమిళ అగ్ర నటుడు అజిత్ ప్రస్తుతం కార్ రేసింగ్ పోటీల్లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రీసెంట్‌గా దుబాయ్‌లో జరిగిన కార్ రేసింగ్ పోటీల్లో మూడో స్థానంలో నిలిచి సత్తాచాటింది అజిత్ రేసింగ్ జట్టు. దీంతో నటుడిగానే కాకుండా రేసర్‌గా రాణించిన అజిత్‌పై ప్రశంసలు కురిపించారు ప్రముఖులు. తమిళ అగ్ర నటుడు అజిత్ ప్రస్తుతం కార్ రేసింగ్ పోటీల్లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రీసెంట్‌గా దుబాయ్‌లో జరిగిన కార్ రేసింగ్ పోటీల్లో మూడో స్థానంలో నిలిచి సత్తాచాటింది అజిత్ రేసింగ్ జట్టు. దీంతో నటుడిగానే కాకుండా రేసర్‌గా రాణించిన అజిత్‌పై ప్రశంసలు కురిపించారు ప్రముఖులు. ఇదిలావుంటే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'విడాముయర్చి' ఏకే 62గా వస్తున్న ఈ సినిమాకు మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. అయితే ఈ సినిమాను తెలుగులో పట్టుదల పేరుతో విడుదల చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. మరోవైపు ఈ సినిమా ట్రైలర్‌ని నేడు 6.40 నిమిషాలకి జెమిని టీవీ వేదికగా లాంఛ్ చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఎంత వాడు గాని తర్వాత అజిత్–త్రిష కాంబినేషన్‌లో ఈ సినిమా రానుండటంతో మూవీ భారీ అంచనాలు ఉన్నాయి.

# ఇలా బతకడం అంత తేలికా..

డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్‌కి ఎంతో మంది ఫ్యాన్స్ ఉన్నారు. ముఖ్యంగా ఆయన మాటలని మళ్లీ మళ్లీ వినాలనుకునే అభిమానులకి అయితే కొదవే లేదు. చాలా మంది సినిమాల్లో త్రివిక్రమ్ రాసే డైలాగులని బాగా ఇష్టపడతారు. నిజానికి ఆయన డైలాగులతో పాటు స్పీచ్‌లు కూడా చాలా ప్రభావితం చేస్తాయి. అంతెందుకు 'అఆ' సినిమా సక్సెస్ మీట్‌లో ఆయన ఇచ్చిన స్పీచ్‌తో ఏకంగా ఓ సినిమానే తీసేశారు. మరి దాని కథ ఏంటో చూద్దామా?



"ప్రపంచం బాగుండాలంటే ఏమీ చెయ్యక్కర్లేదు.. ఇద్దరు మనుషులు పక్కపక్కన కూర్చొని ఒకరి కళ్లల్లోకి ఒకరు చూసుకొని మాట్లాడుకుంటే చాలు.. చాలా మంది అనుకుంటారు ఏదో గొప్ప గొప్ప పనులు చేస్తేనే మనం బావుంటామని.. కానీ ఏమీ చెయ్యక్కర్లే" ఇది చదువుతుంటేనే మీకు అర్థమై ఉంటుంది.. ఇవి త్రివిక్రమ్ శ్రీనివాస్ మాటలని. నిజమే కదా.. జీవితం అంటే ఖరీదైన కార్లు, ఎత్తైన భవనాలు, లెక్కలేనంత డబ్బు, పిలిస్తే పలికే పనివాళ్లు.. ఇంతే అనుకుంటారు చాలా మంది. నిజానికి అలాంటి జీవితం కావాలని కలలు కూడా కంటారు.. కానీ జీవితం అంటే అంతేనా..?

చాలా మంది ఇంతే జీవితం అని భ్రమ పడుతూ ఉంటారు. కానీ నిజమైన జీవితం అంటే ఏంటో ఓసారి త్రివిక్రమ్ చెప్పారు. ఇది అందరికీ అర్థమయ్యేలా ఓ చిన్న కథలా చెప్పారు.

"ఒకాయన రోజూ పొద్దున్నే లేచేవాడు.. అమరావతి ఊరిలో బతికేవాడు ఆయన.. నదికెళ్లి స్నానం చేసేవాడు వచ్చేవాడు.. గుడిలోకి వెళ్లి శివుడి మీద ఓ చెంబుడు నీళ్లు పోసేవాడు.. ఇంటికొచ్చి వాళ్ల ఆవిడకి ఏం కూర వండాలో చెప్పేవాడు.. ఆవిడ వండితే తినేసి అరుగు మీద కూర్చొని.. సాయంత్రం పూట దారిలో వెళ్లే ఇద్దరుముగ్గురు ఫ్రెండ్స్‌తో కబుర్లు చెప్పేవాడు.. ఆ తర్వాత రాత్రికి మళ్లీ వాళ్ల ఆవిడకి ఏం వండాలో చెప్పేవాడు.. అది తినేవాడు.. అప్పుడప్పుడు పండగలొస్తే గుడికెళ్లి అందరితోపాటు భజన చేసేవాడు.. సరదాగా స్నేహితులతో కబుర్లు చెప్పేవాడు.. ఒక 60–70 ఏళ్లకి చచ్చిపోయాడు.. ఇంతే.. ఇంతే కథ.. ఇంకేం లేదు.. చివరిలో ఒక మాట రాస్తాడు.. ఇలా బతకడం మాత్రం.. ఏ తప్పు చేయకుండా అంత తేలికా అని.. అంత తేలికా..?" అంటూ త్రివిక్రమ్ ఒకసారి చెప్పారు. నిజమే కదా.. మామూలుగా బతికి చచ్చిపోయినవాళ్లే మహానుభావులు. త్రివిక్రమ్ చెప్పిన ఈ కథ 'అమరావతి కథలు' అనే పుస్తకంలోనిది. శంకరమంచి సత్యం అనే రచయిత దీన్ని రాశారు. ఈ పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు కూడా వచ్చింది. ఇలాంటి పుస్తకాన్ని కొంతమందే చదివి ఉంటారు.. కానీ దీన్నే స్టేజ్ మీద చెప్పిన త్రివిక్రమ్ స్పీచ్‌ని ఇంకా చాలా మంది విని ఉంటారు.. కానీ ఇదే కథతో సినిమా తీస్తే .. ! అవును ఈ కథతో ఇటీవల ఓ సినిమా కూడా వచ్చింది. 96 అనే గొప్ప ప్రేమకథ తీసిన డైరెక్టర్ ప్రేమ్ కుమార్.. గతేడాది 'సత్యం సుందరం' అంటూ ఓ సినిమా తీశారు. అరవింద్ స్వామి, కార్తి ఇందులో లీడ్ రోల్స్‌లో నటించారు. సూర్య–జ్యోతిక ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా చూసి చాలా మంది అసలు ఇందులో కథ ఎక్కడ ఉందిరా అంటూ రివ్యూలు ఇచ్చారు. కొంతమంది ఏం లేకపోయినా బావుందిగా అనుకున్నారు. ఇంకొంతమంది మాత్రమే ఏం సినిమారా అనుకున్నారు. నిజానికి ఈ సినిమాలో కార్తి పాత్రను సరిగ్గా గమనిస్తే త్రివిక్రమ్ చెప్పిన ఆ స్పీచ్‌లో వ్యక్తి కథలానే ఉంటుంది. అందుకో ఓ నెటిజన్.. త్రివిక్రమ్ మాటలకి.. ఈ సినిమాలో సీన్లు జత చేసి ఓ వీడియోని ఎడిట్ చేశాడు.

# వెన్నెల కిషోర్ నా వారసత్వాన్ని కొనసాగిస్తాడు



టాలీవుడ్ యువ కమెడియన్ వెన్నెల కిషోర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు హాస్య నటుడు బ్రహ్మానందం. తన తర్వాత కామెడీ రంగంలో నా వారసత్వాన్ని వెన్నెల కిషోర్ కొనసాగిస్తాడని తెలిపాడు. బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బ్రహ్మా ఆనందం'. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ చిత్రం. నేడు ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. అయితే ఈ టీజర్ వేడుకలో బ్రహ్మి మాట్లాడుతూ.. ఈ మధ్య మొహం చూడగానే నవ్వు తెప్పించే వారిలో వెన్నెల కిషోర్ ఉన్నాడు. వెన్నెల కిషోర్ తెరపై కనిపిస్తే చాలు ఆటోమేటిక్‌గా నవ్వు వస్తుంది. నా వారసత్వాన్ని కొనసాగించే వారిలలో వెన్నెల కిషోర్ ఒక్కడు. అంతా సరదాగా నటిస్తాడు కిషోర్ అంటూ బ్రహ్మి చెప్పుకోచ్చాడు.


# నా మనసుకెంతో దగ్గరైన పాత్ర..

సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు వచ్చిన పాజిటివ్ టాక్, పెరుగుతున్న కలెక్షన్ల గురించి అందరికీ తెలిసిందే. ఈ సంక్రాంతికి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా ఈ చిత్రం నిలిచేలా ఉంది. రెండ్రోజుల్లోనే 77 కోట్లకు పైగా రాబట్టింది. ఇక మూడు రోజుల్లోనే వంద కోట్ల క్లబ్బులో చేరేలా ఉంది. చూస్తుంటే ఈ మూవీ 200 నుంచి 300 కోట్లు రాబట్టేలానే కనిపిస్తోంది. ఇక లాంగ్ రన్‌లో ఈ మూవీ ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తోంది. తనకు ఇంత మంచి పాత్ర దక్కడంతో ఐశ్వర్యా రాజేష్ ఫుల్ ఖుషీ అవుతోంది.

వెంకటేష్, ఐశ్వర్యా రాజేష్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం సంక్రాంతికి వస్తున్నాం. దిల్ రాజు నిర్మాణంలో అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన మరో బ్లాక్ బస్టర్‌గా సంక్రాంతికి వస్తున్నాం నిలిచింది. సంక్రాంతి సీజన్.. దిల్ రాజు అనిల్ రావిపూడి కాంబో.. పైగా వెంకీమామతో సినిమా అంటే.. అంచనాలు ఎలా ఉంటాయో.. ఫ్యామిలీ ఆడియెన్స్ ఎంతగా ప్రేమను చూపిస్తారో మరోసారి అందరికీ అర్థమైంది. సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు ఫ్యామిలీ ఆడియెన్స్ ఎగబడి వచ్చేస్తున్నారు. అన్ని చోట్లా హౌస్ ఫుల్స్ పడుతున్నాయి.

కొన్ని చోట్ల అయితే సీట్లు సరిపోకపోవడంతో ప్లాస్టిక్ కుర్చీలు వేస్తున్నారు. అలా థియేటర్లకు ఫ్యామిలీని రప్పించడం ఈ మధ్య కాలంలో అనిల్ రావిపూడికే సాధ్యం అవుతోంది. ప్రస్తుతం ఈ సంక్రాంతికి వస్తున్నాం సినిమా అందరినీ ఆకట్టుకుంటోంది. రెండ్రోజుల్లోనే ఈ సినిమాకు 77 కోట్లకు పైగా వసూళ్లు వచ్చాయి. ఇక మూడో రోజు కూడా సాలిడ్ వసూళ్లు వచ్చేలానే ఉన్నాయి. దీంతో మూడో రోజుకే వంద కోట్ల క్లబ్బులోకి చేరేలానే ఉంది.

తాజాగా ఐశ్వర్యా రాజేష్ తన పాత్రకు, ఈ సినిమాకు వస్తున్న ఆదరణను చూసి తెగ సంబరపడిపోతోంది. ఈ మేరకు తన ఇన్ స్టాలో సినిమా స్టిల్స్, షూటింగ్ స్పాట్ పిక్స్‌ను షేర్ చేసింది. మా సినిమా మీద ఇంత ప్రేమను కురిపిస్తున్నందుకు థాంక్స్.. భాగ్యం పాత్రకు ఇంత మంచి రెస్పాన్స్ ఇస్తున్నందుకు థాంక్స్.. భాగ్యం నా మనసుకు ఎంతో దగ్గరైన పాత్ర.. నన్ను నమ్మి ఇంత మంచి కారెక్టర్ నాకు ఇచ్చిన దర్శకుడు అనిల్ రావిపూడి గారికి థాంక్స్..వెంకటేష్ గారితో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది.. ప్రతీ రోజూ ఎంతో నేర్చుకున్నాను.. నా నిర్మాతలకు థాంక్స్.. మీనాక్షి నాకు ఎంతో సపోర్టివ్‌గా నిలిచింది.. మంచి స్నేహితులం అయిపోయాం.. ఈ సక్సెస్ నాకు ఎంతో ప్రత్యేకమైంది.. ఇంత పెద్ద విజయాన్ని అందించిన వారందరికీ థాంక్స్ అని ఎమోషనల్ అయింది. ఇక భాగ్యం పాత్రను ముగ్గురు హీరోయిన్లు రిజెక్ట్ చేశారట. నలుగురు పిల్లల తల్లి పాత్రను చేయలేమంటూ చేతులెత్తేశారట. అలా చివరకు ఈ పాత్ర తన వరకు వచ్చిందని.. భాగ్యం పాత్ర దక్కడం తన భాగ్యమని ఐశ్వర్యా చెబుతోంది.



# అరవింద్ స్వామిని బయటికి పంపేయండి..

ఇండియాలో ప్రస్తుతం ఉన్న బెస్ట్ యాక్టర్స్‌లో విజయ్ సేతుపతి ఒకరు. కోలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకూ ఎన్నో సినిమాలు.. మరెన్నో మరపురాని పాత్రలతో ఆడియన్స్‌ని దగ్గరయ్యారు విజయ్ సేతుపతి. తాజాగా ఓ బాలీవుడ్ ఛానల్ నిర్వహించిన రౌండ్ టేబుల్ ఇంటర్వ్యూలో విజయ్ సేతుపతి పాల్గొన్నారు. ఈ ఇంటర్వ్యూలో విజయ్ మాట్లాడుతుండగా అరవింద్ స్వామి ఆటపట్టించారు. దీనికి విజయ్ సేతుపతి ఇచ్చిన రియాక్షన్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఆ సంగతేంటో చూద్దాం.

బాలీవుడ్‌కి చెందిన ఓ ఛానల్ తాజాగా 'పాన్ ఇండియా యాక్టర్స్ రౌండ్ టేబుల్' అంటూ ఓ చర్చ కార్యక్రమం నిర్వహించింది. దీనికి టాలీవుడ్ టూ బాలీవుడ్‌కి చెందిన ప్రముఖ స్టార్లు హాజరయ్యారు. కోలీవుడ్ నుంచి విజయ్ సేతుపతి, ప్రకాష్ రాజ్, అరవింద్ స్వామి ఈ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. టాలీవడ్ నుంచి సిద్ధూ జొన్నలగడ్డ రాగా మాలీవుడ్ నుంచి ఉన్ని ముకుందన్ హాజరయ్యాడు. ఇక బాలీవుడ్ నుంచి విజయ్ వర్మ ఈ ఇంటర్వ్యూలో మాట్లాడారు.

అయితే విజయ్ సేతుపతి–అరవింద్ స్వామి మంచి ఫ్రెండ్స్ అన్న విషయం చాలా మందికి తెలీదు. ఎంతలా అంటే ఖాళీగా ఉన్న ప్రతిసారి విజయ్ సేతుపతి కాల్ చేసి ఇంటికి రప్పించుకొని మరీ కబుర్లు చెబుతారట అరవింద్ స్వామి. దీంతో ఈ ప్రొగ్రామ్‌లో విజయ్ సేతుపతి సీరియస్‌గా ఓ పాయింట్ గురించి మాట్లాడుతుంటే మొత్తం సిల్లీ చేసేశారు అరవింద్. దీనికి విజయ్ సేతుపతి ఇచ్చిన రియాక్షన్ చూసి నెటిజన్లు నవ్వుకుంటున్నారు.

మీరు ఎప్పుడైనా ఆడిషన్ ఇవ్వడానికి భయపడ్డారా.. మీకు ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ (తనలో తాను తక్కువ అనే ఫీలింగ్) ఉందా అంటూ యాంకర్ విజయ్ సేతుపతిని అడిగారు. దీనికి విజయ్ సమాధానం ఇస్తూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. నాకు తక్కువ అనే ఫీలింగ్ ఉండదు కానీ కొంతమంది యాక్టర్స్‌ని చూసినప్పుడు ముఖ్యంగా అరవింద్ స్వామి, ప్రకాష్ ఇద్దరి యాక్టింగ్ నాకు చాలా ఇష్టం.. వాళ్లని చూసేటప్పుడు నాకు ఒక భయం వస్తుంది.. ఇలా నేను చేయగలనా.. వాళ్లు ఎంత బాగా యాక్ట్ చేస్తున్నారు అని అనుకుంటా అంటూ విజయ్ సేతుపతి ఏదో చెబుతున్నారు.





అప్పుడు అరవింద్ స్వామి పక్కనే ఉన్న ప్రకాష్ రాజ్ వైపు తిరిగి చూశావా వీడి డబుల్ యాక్షన్ అన్నట్లు కళ్లు ఎగరేస్తూ ఓ ఎక్స్‌ప్రెషన్ ఇచ్చారు. దీనికి ప్రకాష్ రాజ్ కూడా అవునవును అన్నట్లు సైగ చేశారు. దీంతో ఇద్దరూ నవ్వుకున్నారు. ఇది చూసి సార్ ఆపుతారా మీరు.. ముందు ఈయన్ని బయటికి పంపేయండి.. ఇంటర్వ్యూని స్పాయిల్ చేస్తున్నారు అంటూ విజయ్ సేతుపతి సరదాగా అన్నారు. దీనికి అక్కడున్న అందరూ తెగ నవ్వుకున్నారు. ఇలా ఆ ఇంటర్వ్యూలో తమన్నా లవర్ విజయ్ వర్మని, ఉన్ని ముకుందన్‌ని, విజయ్ సేతుపతిని తెగ ఆటపట్టించారు అరవింద్ స్వామి. ఇలా చర్చ మొత్తం చాలా ఎంటర్‌టైనింగ్‌గా సాగింది. ముఖ్యంగా విజయ్ సేతుపతి.. అరవింద్ స్వామి అల్లరి చూసి నెటిజన్లు ఫన్నీ కామెంట్లు పెడుతున్నారు. అసలు వీళ్లు పాన్ ఇండియా స్టార్లు కాదు స్కూల్ పిల్లల్లా గొడవ పడుతున్నారు అంటూ సరదాగా కామెంట్లు చేస్తున్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.